

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | ఆదివారం 14-09-2025 | సంపుటి - 26 | సంచిక - 123 | రూ : 4 | పేజీలు: 8


# కృష్ణా జలాల్లో రాష్ట్ర వాటా సాధిస్తాం

- ట్రిబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపించాలి
- 904 టీఎంసీలు కేటాయించేలా పట్టుబట్టాలి
- నీటిపారుదల శాఖ నిపుణులు, న్యాయవాదులతో సీఎం రేవంత్‌రెడ్డి
- నీటి వాటాల సాధనలో కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ



హైదరాబాద్: ''కృష్ణాలో నికర, మిగులు, వరద జలాల్లో ఏవైనా సరే... తెలంగాణకు చెందాల్సిన వాటాలో చుక్క నీటిని కూడా వదులుకునేది లేదు. మన రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన 904 టీఎంసీల వాటాను సాధించి తీరుతాం. ఇందుకోసం ట్రిబ్యునల్‌లో సమర్థ వాదనలు వినిపించడానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలి'' అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. అవసరమైన ఆధారాలన్నీ న్యాయనిపుణులకు అందించాలని ఇంజినీర్లు, అధికారులకు సూచించారు.

తరువాయి 2లో



2లో

నేపాల్ తొలి మహిళా ప్రధానికి దలైలామా

## అభినందనలు

- నేపాల్ తాత్కాలిక ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన సుశీలా కర్కి
- హిమాలయ దేశానికి తొలి మహిళా ప్రధానిగా రికార్డు
- సుశీలా కర్కికి అభినందనలు తెలిపిన దలైలామా
- టిబెటన్ శరణార్థులకు ఆశ్రయంపై నేపాల్‌కు కృతజ్ఞతలు
- తీవ్ర నిరసనల నేపథ్యంలో కుప్పకూలిన కేపీ శర్మ ఓలీ ప్రభుత్వం

శాంతిభద్రతలకు

# ప్రాధాన్యం ఇవ్వండి...

- జిల్లా ఎస్పీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమావేశం
- శాంతిభద్రతల పరిరక్షణకే అత్యంత ప్రాధాన్యత అని స్పష్టీకరణ
- రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించవద్దని కఠిన హెచ్చరిక
- వివేకా హత్య, సింగయ్య మృతి కేసులను అధ్యయనం చేయాలని సూచన
- దర్యాప్తులో టెక్నాలజీ వాడకం పెంచాలని ఆదేశం
- 'రియాక్ట్, రీచ్, రెస్పాండ్, రిజల్ట్' విధానాన్ని పాటించాలని పోలీసులకు పిలుపు



2లో



2లో

## ఢిల్లీలో ఇన్ ఫ్లుయెంజా వైరస్ కలకలం

- దేశ రాజధాని ఢిల్లీలో H3N2 వైరస్ కేసులు
- పెరుగుతున్న కేసులతో ఆసుపత్రులకు పెరుగుతున్న రోగుల తాకిడి
- ఇది ఇన్ ఫ్లుయెంజా-ఏ రకానికి చెందిన వైరస్
- జ్వరం, దగ్గు, గొంతు నొప్పి ప్రధాన లక్షణాలు
- మాస్కులు, చేతుల శుభ్రతే నివారణ మార్గాలని నిపుణుల సూచన
- వృద్ధులు, చిన్నారులు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక



2లో

నష్టాలు వస్తున్నాయి..

## మెట్రో రైలు నడపలేం

- ఎల్ అండ్ టీ లేఖ
- భారీ నష్టాల వల్ల హైదరాబాద్ మెట్రో నిర్వహణ కష్టమన్న ఎల్ అండ్ టీ
- తమ వల్ల కాదంటూ చేతులెత్తేసిన నిర్మాణ సంస్థ
- నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించే యోచన
- కేంద్ర గృహనిర్మాణ శాఖ కార్యదర్శికి లేఖ రాసిన అధికారులు

## ఐజ్వాల్‌కు రైలు వచ్చేసింది..



2లో



- మిజోరంలో కీలకమైన బైరబీ-సైరంగ్ రైల్వే లైన్‌ను ప్రారంభించిన ప్రధాని
- రాష్ట్రంలో రూ.9,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం
- దేశ రైల్వే మ్యాప్‌పైకి చేరిన నాలుగో ఈశాన్య రాజధానిగా ఐజ్వాల్
- ఢిల్లీ, కోల్‌కతా, గువాహటిలకు మూడు కొత్త రైలు సర్వీసుల ప్రారంభం
- రైల్వే లైన్ నిర్మాణానికి రూ.8,070 కోట్ల ఖర్చు
- పలు రహదారులు, వంతెన, ఎల్‌పీజీ ప్లాంట్‌కు ప్రధాని శంకుస్థాపన

## 'ఆపరేషన్ సిందూర్'లో మన ఆయుధాలే మనల్ని కాపాడాయి : నరేంద్ర మోదీ

2లో

అంతర్జాతీయ గుర్తింపు దిశగా

# 'తిరుమల కొండల సహజ వారసత్వ సంపద'

- విశాఖలోని ఎర్ర మట్టి దిబ్బలకూ..
- యునెస్కో తాత్కాలిక జాబితాలో చోటు
- దేశ వ్యాప్తంగా మరో ఐదు ప్రదేశాలు

2లో



విశాఖపట్నం: తిరుమల కొండల సహజ వారసత్వ సంపద, భీమిలి ఎర్రమట్టి దిబ్బలు సహా దేశంలోని ఏడు ఆస్తులకు ప్రపంచ వారసత్వ గుర్తింపు కోసం యునెస్కో రూపొందించిన తాత్కాలిక జాబితాలో చోటు లభించింది. మిగిలిన వాటిలో మహారాష్ట్రలోని పంచగాని, మహాబలేశ్వర్ ప్రాంతంలోని డెక్కన్ ట్రాప్స్, కర్ణాటకలోని ఉడుపిలో ఉన్న సెయింట్ మేరీస్ ఐలాండ్ క్లస్టర్ జియోలాజికల్ హెరిటేజ్, మేఘాలయలోని మేఘాలయన్ ఏజ్ గుహలు (ఈస్ట్ ఖాసి హిల్స్), నాగాలాండ్‌లోని నాగా హిల్ ఓఫియోలైట్, కేరళలోని వర్కాల సహజ వారసత్వ సంపద ఉన్నాయి. ఈ వివరాలను యునెస్కో ఎక్స్‌లో వెల్లడించింది. ఈ ఏడింటితో కలిపితే తాత్కాలిక జాబితాలో ఇప్పటిదాకా భారత్‌లోని 69 అంశాలకు చోటు లభించినట్లయింది.

### పవిత్రత ఉట్టిపడే తిరుమల గిరులు

శ్రీమహావిష్ణువు శయనించిన ఆదిశేషుడి ఏడు పడగలే తిరుపతిలో శ్రీనివాసుడు కొలువైన సప్తగిరులని పురాణ ప్రతీతి. ఆ ఏడు

తరువాయి 2లో

# కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు...!



ఏడు కొండలలో
మేలిముత్యంలా మెరిసేవాడా..!
శిలల శిఖరాల
సింహాసనంపై కొలువైనవాడా...!
ఓ ఏడు కొండలవాడా..!
ఓ వెంకటరమణా..! గోవిందా..!
గోవిందా.!

కోర్కెలు తీర్చే కోనేటి రాయా...
ఏ దిక్కున దాగున్నావయ్యా..?
ఏ లోకాన వెలిసున్నావయ్యా..?
ఏ చోట చూసినా
నీవుందువందురే...
ఏమిటో నీ మాయ
ఎరుగకున్నామాయే...
ఎన్ని సార్లు పిలిచినా
వినిపించుకోవాయే...
ఎన్ని మెట్లు ఎక్కినా
నీ దర్శనం దక్కదాయె...
నీ చల్లనిచూపు కరువై
మా బ్రతుకులు బరువాయే...!

దీనులను కాపాడే ఓ దయామయా..!
నీ దివ్యదర్శనం కోసం ఆరాటంతో
ఈ కారడవిలో కాలినడకన
ఆయాసంతో అన్నిమెట్లెక్కి...ఆశతో
వస్తున్నామయ్యా...ఓ వెంకటేశా..!

నాడు మకరముఖంలో చిక్కుకున్న
గజేంద్రుని రక్షించిన రీతిగా
భక్షించే పులులున్న ఈ అడవిదారిలో
రక్షించగ రావయ్యా ఓ శ్రీహరి...
ఓ ఏడు కొండలవాడా...!
ఓ వెంకటరమణా..! గోవిందా..!
గోవిందా.!

తిరుమల గర్భగుడిలో
నీ పవిత్రనామాన్ని జపిస్తూ...
అఖండమైన...అపురూపమైన...
అతి సుందరమైన...మనోహరమైన...
మంగళకరమైన...నీ దివ్యస్వరూపాన్ని
తిలకిస్తూ...పులకించి పోయామయ్యా...!

భక్తిరస సంద్రంలో
మునిగిపోయామయ్యా..!

మహానందమాయే...మాకు ఓ మహాదేవ..!
ఓ ఏడు కొండలవాడా...!
ఓ వెంకటరమణా..!
గోవిందా..!గోవిందా..!

కష్టాల అగ్నిలో
దహించుకుపోతున్న
మా బ్రతుకును
స్వర్ణపుష్పాల వనంగా
విరబూయించుమయా...
అంధకారపుపొరల్లో చిక్కుకున్న
మా జీవితాన వెన్నెల జల్లుల
పూలవానలు కురిపించుమయా...!

మా కష్టాలను తీర్చంగ
మా కన్నీటిని తుడువంగ
వేగమే రావయ్యా రా...
ఓ ఏడు కొండలవాడా...!
ఓ వెంకటరమణా..! గోవిందా..!
గోవిందా.!

**రచన :**
**కవి రత్న**
**సాహిత్య ధీర**
**సహస్ర కవి భూషణ్**
**పోలయ్య కూకట్లపల్లి**
అత్తాపూర్, హైదరాబాద్

# నష్టాలు వస్తున్నాయి.. మెట్రో రైలు నడపలేం: ఎల్ అండ్ టీ లేఖ

భాగ్యనగరానికి మణిహారంగా నిలిచిన హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణపై ఎల్ అండ్ టీ సంస్థ సంచలన వ్యాఖ్యలు చేసింది. వరుస నష్టాల కారణంగా మెట్రోను ఇకపై నడపడం తమ వల్ల కాదని, నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని యోచిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు తమ ఆర్థిక ఇబ్బందులను వివరిస్తూ కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి జైదీప్‌కు ఎల్ అండ్ టీ ఉన్నతాధికారులు లేఖ రాశారు. గత కొంతకాలంగా మెట్రో రైలుకు ఆశించిన స్థాయిలో ఆదాయం రావడం లేదని, దీనికి తోడు పేరుకుపోయిన బకాయిలతో సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుందని లేఖలో పేర్కొన్నారు. టికెట్ల ద్వారా వచ్చే ఆదాయం నిర్వహణ ఖర్చులకు కూడా సరిపోవడం లేదని, ఈ పరిస్థితుల్లో మెట్రోను నడపడం తమకు భారంగా మారిందని ఎల్ అండ్ టీ అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు.

# కృష్ణా జలాల్లో రాష్ట్ర వాటా సాధిస్తాం

**(మొదటిపేజీ తరువాయి)**

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని, రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు బలమైన వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో దిల్లీలో కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ విచారణ జరగనుండగా తెలంగాణ తుది వాదనలు వినిపించనుంది. ఈ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై శనివారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఈఎన్సీ అంజద్ హుస్సేన్, సీఎంవో కార్యదర్శి మాణిక్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... "కృష్ణా జలాల్లో తెలంగాణకు ఇంతకాలం జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేయాలి. రాష్ట్ర సాగు, తాగునీటి అవసరాలతోపాటు మెట్ట, కరవు ప్రాంతాలైన ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప వేరే గత్యంతరం లేదనే విషయాన్ని ట్రైబ్యునల్ దృష్టికి బలంగా తీసుకెళ్లాలి. నదీజలాల వాటాల పంపిణీ, సహజ న్యాయసూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడిన తెలంగాణకు కృష్ణాలో 904 టీఎంసీల నీళ్లు రావాల్సి ఉంది. అందుకనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలి.

# ఐజ్వాల్‌కు రైలు వచ్చేసింది.. చారిత్రాత్మక ప్రాజెక్టును ప్రారంభించిన మోదీ

ఈశాన్య రాష్ట్రమైన మిజోరం అభివృద్ధిలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. రాష్ట్ర రాజధాని ఐజ్వాల్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానించే అత్యంత కీలకమైన బైరబీ సైరంగ్ రైల్వే లైన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు. ఈ చారిత్రాత్మక పర్యటనలో భాగంగా ఆయన రాష్ట్రవ్యాప్తంగా రూ.9,000 కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దీంతో, గువాహటి, అగర్తల, ఇటానగర్ తర్వాత రైలు మార్గంతో అనుసంధానమైన నాలుగో ఈశాన్య రాజధానిగా ఐజ్వాల్ నిలిచింది. 51.38 కిలోమీటర్ల పొడవైన ఈ రైల్వే ప్రాజెక్టు ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని మోదీ మూడు కొత్త రైళ్లను కూడా జెండా ఊపి ప్రారంభించారు. వీటిలో సైరంగ్‌ఆనంద్ విహార్ (ఢిల్లీ) రాజధాని ఎక్స్‌ప్రెస్ (వారానికి ఒకసారి), కోల్‌కతాసైరంగ్ ఎక్స్‌ప్రెస్ (వారానికి మూడుసార్లు), గువాహటి సైరంగ్ ఎక్స్‌ప్రెస్ (రోజువారీ) ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా మిజోరంలో పర్యాటకం, వాణిజ్యం గణనీయంగా పుంజుకోవడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు తెలిపారు.

# 'ఆపరేషన్ సిందూర్'లో మన ఆయుధాలే మనల్ని కాపాడాయి: నరేంద్ర మోదీ

దేశంలో తయారైన ఆయుధాలే 'ఆపరేషన్ సిందూర్' సమయంలో దేశాన్ని కాపాడాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం కనబరిచిన ధైర్యసాహసాలను, నైపుణ్యాన్ని ఆయన ప్రశంసించారు. శనివారం మిజోరం రాజధాని ఐజ్వాల్, మణిపూర్ రాజధాని ఇంఫాల్‌లో జరిగిన సభల్లో ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఆపరేషన్ సిందూర్' ద్వారా మన సైనికులు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారికి గట్టి గుణపాఠం చెప్పారని అన్నారు. ఈ ఆపరేషన్‌లో మన సైన్యం ప్రదర్శించిన శక్తిని, పరాక్రమాన్ని యావత్ ప్రపంచం చూసిందని తెలిపారు. "ఈ విజయంలో 'మేడ్ ఇన్ ఇండియా' ఆయుధాలు అత్యంత కీలక పాత్ర పోషించాయి. దేశ భద్రతకు మన ఆర్థిక వ్యవస్థ, తయారీ రంగం బలోపేతం కావడం చాలా ముఖ్యం" అని మోదీ వివరించారు. దేశం గర్వపడేలా మన సైనికులు పాకిస్థాన్ సైన్యంపై నిర్ణయాత్మక దెబ్బ తీశారని ఆయన పేర్కొన్నారు. ఇంఫాల్‌లోని చారిత్రక కాంగ్లా కోటలో జరిగిన సభలో ప్రధాని మాట్లాడుతూ, మణిపూర్‌కు చెందిన ఎందరో బిడ్డలు దేశ రక్షణలో భాగంగా సరిహద్దుల్లో సేవలు అందిస్తున్నారని కొనియాడారు. 'ఆపరేషన్ సిందూర్'లో మణిపూర్ వీరుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. ఈ ఆపరేషన్‌లో ప్రాణత్యాగం చేసిన అమర జవాన్ దీపక్ చింగ్‌ఖామ్ ధైర్యసాహసాలకు సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. దీపక్ చింగ్‌ఖామ్ త్యాగాన్ని దేశం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని మోదీ ఉద్ఘాటించారు. బీఎస్ఎఫ్ 7వ బెటాలియన్‌కు చెందిన 25 ఏళ్ల దీపక్ చింగ్‌ఖామ్, జమ్ములోని ఆర్ఎస్ పురా సెక్టార్‌లో అంతర్జాతీయ సరిహద్దు వద్ద మే 10న జరిగిన కాల్పుల్లో తీవ్రంగా గాయపడి మరుసటి రోజు అసువులు బాసినట్లు ప్రభుత్వం గతంలో వెల్లడించింది.

# శాంతిభద్రతలకు ప్రాధాన్యం ఇవ్వండి... పెట్టుబడులకు అదే కీలకం

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, ఈ విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని, తద్వారా యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు మెరుగుపడి రాష్ట్ర వృద్ధి రేటు పెరుగుతుందని ఆయన అన్నారు. జిల్లాల ఎస్పీలతో బదిలీల అనంతరం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని కఠినంగా హెచ్చరించారు.

- **నేర రాజకీయాలకు వివేకా హత్య, సింగయ్య మృతి కేసులే నిదర్శనం**

ప్రస్తుత సమాజంలో నేరాల స్వరూపం మారిందని, రాజకీయాలను అడ్డుపెట్టుకుని నేరాలు చేసే సంస్కృతి పెరిగిపోయిందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. "గతంలో రాజకీయ నాయకులు తమ అవసరాల కోసం నేరస్థులను వాడుకునేవారు. కానీ ఇప్పుడు నేరస్థులే రాజకీయ ముసుగు వేసుకుంటున్నారు. దీనికి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసే అతిపెద్ద ఉదాహరణ. ఆ హత్యను మొదట గుండెపోటుగా చిత్రీకరించారు, ఆ తర్వాత నాపై నెట్టే ప్రయత్నం చేశారు. సీబీఐ విచారణ కావాలని అడిగి, ఆ తర్వాత వద్దన్నారు. ఒకే కేసులో ఇన్ని మలుపులు దేశంలో మరెక్కడా చూసి ఉండరు. ఇది ప్రతి పోలీసు అధికారి అధ్యయనం చేయాల్సిన కేస్ స్టడీ," అని చంద్రబాబు వివరించారు. అలాగే, ఇటీవల జరిగిన సింగయ్య మృతి ఘటనను కూడా ఆయన ప్రస్తావించారు. "సొంత పార్టీ కార్యకర్త తమ కారు కింద పడి చనిపోతే, ఆ విషయాన్ని రెండు రోజుల పాటు దాచిపెట్టారు. వీడియోలు బయటకు రాకపోతే ఆ నిజం తెలిసేదే కాదు. పైగా, బాధిత కుటుంబంతోనే ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడించారు. ఇలాంటి క్రిమినల్ రాజకీయాలు నడుస్తున్న రోజుల్లో మనం ఉన్నామన్నది అధికారులు గుర్తించాలి," అని సీఎం అన్నారు.

- **గత అనుభవాలతో శాంతిభద్రతల పటిష్టత**

తాను గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజం వంటి సమస్యలను ఉక్కుపాదంతో అణచివేశానని చంద్రబాబు గుర్తుచేశారు. "రాయలసీమలో ఫ్యాక్షన్‌ను రూపుమాపడానికి మా పార్టీ ప్రజాప్రతినిధులను సైతం అరెస్టు చేయించాను. అంత కఠినంగా వ్యవహరించడం వల్లే అది సాధ్యమైంది. బెజవాడలో రౌడీయిజాన్ని సమర్థులైన అధికారులతో అరికట్టాం. నాడు హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడటం వల్లే నేడు అదొక బ్రాండ్‌గా నిలిచింది," అని తెలిపారు. నక్సలిజంపై కఠినంగా వ్యవహరించినందుకే తనపై అలిపిరిలో దాడి జరిగిందని, అయినా తాను వెనక్కి తగ్గలేదని సీఎం అన్నారు.

**టెక్నాలజీతో నేరాల ఛేదన**

మారుతున్న కాలానికి అనుగుణంగా పోలీసు వ్యవస్థ కూడా అప్‌డేట్ కావాలని చంద్రబాబు సూచించారు. "దర్యాప్తులో టెక్నాలజీని 100 శాతం ఉపయోగించుకోవాలి. టెక్నాలజీతోనే ఉత్తమ ఫలితాలు వస్తాయి. పాస్టర్ ప్రవీణ్ మృతి కేసులో సీసీటీవీ ఫుటేజ్ లేకపోతే, ఆ నెపాన్ని ప్రభుత్వానికి అంటగట్టేవారు. టెక్నాలజీ సాయంతోనే వాస్తవాలు నిరూపించగలిగాం," అని ఆయన అన్నారు. సోషల్ మీడియాలో రెచ్చిపోతున్న సైకోలను, మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచే వారిని కఠినంగా అణచివేయాలని ఆదేశించారు.

**'4R' విధానంతో ఉత్తమ పోలీసింగ్**

- పోలీసులు "రియాక్ట్, రీచ్, రెస్పాండ్, రిజల్ట్" (React, Reach, Respond, Result) అనే '4R' విధానాన్ని పాటించాలని సీఎం పిలుపునిచ్చారు.
- రియాక్ట్: ఘటన జరిగిన వెంటనే స్పందించాలి.
- రీచ్: నేర స్థలానికి స్వయంగా చేరుకుని పర్యవేక్షించాలి.
- రెస్పాండ్: మీడియా, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలపై వెంటనే స్పందించి వాస్తవాలు వెల్లడించాలి.
- రిజల్ట్: ప్రతి కేసులోనూ వేగంగా దర్యాప్తు పూర్తిచేసి ఫలితాలు రాబట్టాలి.

ఈ విధానాన్ని స్టేషన్ హౌస్ ఆఫీసర్ నుంచి ఉన్నతాధికారి వరకు పాటిస్తే రాష్ట్రంలో ఉత్తమ పోలీసింగ్ సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటూనే, అసాంఘిక శక్తులు భయపడేలా పనిచేయాలని సూచించారు. తప్పు చేస్తే ఏ పార్టీ వారైనా వదిలిపెట్టవద్దని, ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర భవిష్యత్తుకు శాంతిభద్రతలే పునాది అని, ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎస్పీలకు చంద్రబాబు పిలుపునిచ్చారు.

# నేపాల్ తొలి మహిళా ప్రధానికి దలైలామా అభినందనలు

హిమాలయ దేశం నేపాల్ రాజకీయాల్లో ఒక నూతన అధ్యాయం ఆరంభమైంది. ఆ దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఒక మహిళ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. నిన్న 73 ఏళ్ల సుశీలా కర్కి నేపాల్ తాత్కాలిక ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ చారిత్రక సందర్భంలో టిబెటన్ల ఆధ్యాత్మిక గురువు దలైలామా ఆమెకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ధర్మశాలలోని తన కార్యాలయం నుంచి దలైలామా ఒక ప్రకటన విడుదల చేశారు. నేపాల్, టిబెట్ ప్రజల మధ్య చారిత్రకంగా బలమైన సంబంధాలు ఉన్నాయని గుర్తుచేశారు. "1959లో టిబెట్ నుంచి బలవంతంగా వెళ్లగొట్టబడిన తర్వాత టిబెటన్ శరణార్థులకు పునరావాసం కల్పించడంలో నేపాల్ ప్రభుత్వం, ప్రజలు అందించిన సహాయానికి నేను ఎంతో కృతజ్ఞుడను" అని ఆయన పేర్కొన్నారు. నేపాల్‌లో టిబెటన్ సమాజం చిన్నదే అయినప్పటికీ, దేశ ఆర్థిక వృద్ధికి గణనీయమైన సహకారం అందిస్తోందని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నేపాల్ ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించి, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో సుశీలా కర్కి విజయవంతం కావాలని దలైలామా ఆకాంక్షించారు. నేపాల్‌లో జరుగుతున్న అభివృద్ధి ఫలాలు నిరుపేదలకు, అవసరమైన వారికి చేరినప్పుడే దానికి నిజమైన అర్థం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల నేపాల్‌లో జరిగిన తీవ్రమైన నిరసనల కారణంగా కేపీ శర్మ ఓలీ నేతృత్వంలోని ప్రభుత్వం కుప్పకూలింది. ఓలీ పాలనకు వ్యతిరేకంగా 'జెన్‌జీ' నిరసనకారులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. పలువురి పేర్లు ప్రచారంలోకి వచ్చినప్పటికీ, ఎక్కువమంది నిరసనకారులు సుశీలా కర్కి నాయకత్వానికి మద్దతు తెలిపారు.

# ఢిల్లీలో ఇన్ ఫ్లుయెంజా వైరస్ కలకలం

దేశ రాజధాని ఢిల్లీలో H3N2 ఇన్ ఫ్లుయెంజా వైరస్ కలకలం సృష్టిస్తోంది. కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటంతో ఆసుపత్రులు, క్లినిక్‌లు రోగులతో నిండిపోతున్నాయి. ముఖ్యంగా శీతాకాలం కావడంతో ఈ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. ఈ నేపథ్యంలో ఆరోగ్య శాఖ అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కీలక హెచ్చరికలు జారీ చేశారు.

**ఏమిటీ H3N2 వైరస్?**

H3N2 అనేది ఇన్ ఫ్లుయెంజాఏ వైరస్‌కు చెందిన ఒక ఉపరకం. ఇది సాధారణంగా సీజనల్ ఫ్లూ, జలుబుకు కారణమవుతుంది. ఇది మన శ్వాసకోశ వ్యవస్థపై దాడి చేస్తుంది. తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా ఒకరి నుంచి మరొకరికి చాలా వేగంగా వ్యాపిస్తుంది. రద్దీగా ఉండే ప్రాంతాల్లో దీని వ్యాప్తి మరింత ఎక్కువగా ఉంటుంది.

**లక్షణాలు ఎలా ఉంటాయి?**

ఈ వైరస్ సోకినవారిలో కొన్ని సాధారణ లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన జ్వరం, పొడి దగ్గు లేదా కఫంతో కూడిన దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారడం లేదా దిబ్బడ వంటివి ప్రధానంగా ఉంటాయి. వీటితో పాటు తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులు, నీరసం, అలసట వంటివి కూడా బాధిస్తాయి. కొందరిలో, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధుల్లో వాంతులు, విరేచనాలు కూడా కనిపించవచ్చు.

**నివారణ, చికిత్స**

ఈ ఫ్లూ బారిన పడకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. రద్దీ ప్రదేశాల్లో మాస్క్ ధరించడం, తరచూ చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవడం చాలా ముఖ్యం. ఫ్లూ లక్షణాలు ఉన్నవారికి దూరంగా ఉండాలి. సీజనల్ ఇన్ ఫ్లుయెంజా టీకా తీసుకోవడం వల్ల వైరస్ తీవ్రతను తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ వైరస్ సోకితే, వైద్యుల సలహాతో పారాసెటమాల్ వంటి మందులు వాడాలి. పుష్కలంగా విశ్రాంతి తీసుకోవడం, నీరు, ద్రవ పదార్థాలు ఎక్కువగా తాగడం వల్ల త్వరగా కోలుకోవచ్చు. సాధారణంగా 5 నుంచి 7 రోజుల్లో లక్షణాలు తగ్గుముఖం పడతాయి.

**వీరికి ప్రమాదం ఎక్కువ**

అయితే, కొందరి విషయంలో ఈ వైరస్ ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. 65 ఏళ్లు పైబడిన వృద్ధులు, ఐదేళ్లలోపు చిన్నారులు, గర్భిణులు, మధుమేహం, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఏవైనా లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం ఉత్తమం.

# గాంధీ ఆసుపత్రి బ్రాండింగ్‌పై కన్సల్టెన్సీ ఏర్పాటు

శిఖరాలూ.. శేషాద్రి, నీలాద్రి, గరుడాద్రి, అంజనాద్రి, వృషభాద్రి, నారాయణాద్రి, వేంకటాద్రి. అడుగడుగునా పవిత్రత ఉట్టిపడే తిరుమల గిరుల్లో ఒక్కో కొండదీ ఒక్కో చరిత్ర. 1830లో ఈ ప్రాంతాన్ని సందర్శించిన యాత్రా చరిత్రకారుడు ఏనుగుల వీరాస్వామయ్య అప్పట్లో ఈ ప్రాంత విశేషాల గురించి రాశారు. ఆధ్యాత్మికత, ప్రకృతి రమణీయత మేళవించిన తిరుమల కొండలు జీవ వైవిధ్యానికి నెలవు. అరుదైన వృక్ష, జంతుజాతులకు ఆలవాలం. ఇక్కడి వాతావరణం కూడా వైవిధ్యం. కొండలపై నిరంతరం శీతల పవనాలు వీస్తుంటాయి. తరచూ వర్షపు జల్లులు కురుస్తుంటాయి. అనేక జలపాతాలు కనివిందు చేస్తాయి. ఎందరో రుషులు, మునులు తపస్సునాచరించిన చారిత్రక ఆనవాళ్లు ఉన్నాయి. ఇక్కడి తీర్థక్షేత్రాలపై ఎన్నో గాథలు ప్రచారంలో ఉన్నాయి.

**వేల ఏళ్ల క్రితం ఏర్పడిన ఎర్రమట్టి దిబ్బలు**

యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల తాత్కాలిక జాబితా2025లో విశాఖ జిల్లా భీమిలి సమీపంలోని ఎర్రమట్టి దిబ్బలకు చోటు దక్కడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. తుది జాబితాలో చోటు దక్కితే.. ఎర్రమట్టి దిబ్బల పరిరక్షణ మరింత పకడ్బందీగా సాగుతుంది. ప్రస్తుతం భీమిలి వద్ద తీరానికి 200 మీటర్ల దూరంలో, సముద్ర మట్టానికి 10 నుంచి 90 మీటర్ల ఎత్తులో ఎర్రమట్టి దిబ్బలున్నాయి. వేల సంవత్సరాలుగా గాలులకు ఎగురుతూ వచ్చిన ఇసుక రేణువులు దిబ్బలుగా మారాయి. ఇందుకు భౌగోళికంగా చోటుచేసుకున్న కొన్ని వాతావరణ మార్పులు అనుకూలించాయి.

# మీడియా స్వేచ్ఛను హరించాలనుకోవడం సిగ్గుచేటు..

* సాక్షి ఎడిటర్, జర్నలిస్టులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి..
* అందోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాంబాబు..

అందోలు, ప్రజాస్ఫూర్తి: ప్రశ్నించే హక్కు, తప్పొప్పులను వెలికితీసే హక్కు సమాజంలో మీడియాకు ఉందని వారి హక్కులను, స్వేచ్ఛను హరించేలా ఏపి కూటమి ప్రభుత్వం వ్యవహరిందం సిగ్గుచేటని అందోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాంబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం 'సాక్షి' ఎడిటర్ ధనుంజయరెడ్డితో పాటు జర్నలిస్టులపై అక్రమంగా కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. మీడియా సంస్థలపై కేసులు పెట్టడం గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేదు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని



ప్రశ్నించిన సాక్షిపై అక్కడి ప్రభుత్వం కక్షపూరిత వైఖరితో వ్యవహరించడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనన్నారు. మీడియా పట్ల ప్రభుత్వాలకు గౌరవం ఉండాలి. మీడియాను, మీడియా ప్రతినిధులను ఇబ్బందులకు గురిచేసిన ప్రభుత్వాలు ఎక్కువ రోజులు మనుగడ సాగించలేవన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని కూటమి సర్కార్ పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలన్నారు. ఏమైనా లోపాలుంటే వివరణ ఇస్తే సరిపోతుంది, కానీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ రాజకీయాలు చేయడం వలన ప్రజలకు ఏం సందేశం ఇస్తున్నారో ఆలోచించుకోవాలి. పత్రికా స్వేచ్ఛను కాలరాస్తూ వాక్ స్వాతంత్ర్యాన్ని హరిస్తున్న ఇలాంటి చర్యలను మానుకుంటే మంచిదన్నారు. పత్రికలో ఏదైనా వార్త వస్తే దానిపై అభ్యంతరాలుంటే వివరణ కోరడం లేదా రిజాయిండార్ ఇవ్వడం ఆనవాయితీ కాగా ఏకంగా అక్రమ కేసులు మోపి 'సాక్షి' జర్నలిస్టులను కోర్టుకు ఈడ్వటాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగేలా, ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగించేలా ఏపీ ప్రభుత్వం వ్యవహరించడం సరికాదన్నారు. ఒక వార్త విషయంలో ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఏకంగా ఎడిటర్ పై పోలీసు కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అమరావతి కోసం పొన్నూరు అనే ప్రాంతాన్ని ముంచేశారు అంటూ వైఎస్సార్ సీపీకి చెందిన ఒక నాయకుడు చేసిన ఆరోపణను ఆయన వ్యాఖ్యల రూపంలోనే 'సాక్షి'లో ప్రచురించారు. దానిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే అదే పత్రికాముఖంగా ఖండించాలేగానీ ఈ విధంగా పోలీస్ కేసులు పెట్టడం ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా మీడియా స్వేచ్ఛను హరిస్తూ పోలీస్ కేసులు పెడితే సహించేది లేదన్నారు.

## కొత్త ఆలోచనలకు, సరికొత్త అవకాశాలకు వేదిక ఎగ్జిబిషన్

* బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : కొత్త ఆలోచనలకు, సరికొత్త అవకాశాలకు వేదిక ఎగ్జిబిషన్ అని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని "హైందవ నిమంత్రణ్" లో ఏర్పాటుచేసిన "ది క్లోజెట్ స్టోరీస్" ఎగ్జిబిషన్ ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఎగ్జిబిషన్ ల ఏర్పాటు ద్వారా నూతన ఉత్పత్తులను ప్రదర్శించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తెల్లా కృష్ణవేణి వినోద్, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరినగర్ లో ప్రజల సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్కు వినతి



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గిరినగర్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు శనివారం స్థానిక కార్పొరేటర్ బి. విజయ్ శేఖర్ గౌడ్ ను చింతల్ లోని కార్పొరేటర్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యల నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కార్పొరేటర్ దృష్టికి తీసుకవచ్చారు. దీంతో స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. వీలైనంత తొందరగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులతో పాటు ఇతర మిగిలిన రోడ్డు పనులను కూడా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని గిరినగర్ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుల, గిరినగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్ ఫిట్నెస్ స్టూడియో ప్రారంభం



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : ప్రస్తుత సమాజంలో వ్యాయామం కేవలం శారీరక దారుఢ్యం కొరకే కాకుండా మనిషి ఆరోగ్యానికి ఎంతైనా అవసరమని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన బెల్ ఫిట్నెస్ స్టూడియోని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జగద్గిరిగుట్ట సీఐ నరసింహ లతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ బెల్ ఫిట్నెస్ స్టూడియో ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. బెల్ ఫిట్నెస్ స్టూడియా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్నెస్ స్టూడియో యజమాని ఆఫీజ్ పటేల్, నాయకులు,కార్యకర్తలు, కాలనీవాసులు, ఫిట్నెస్ స్టూడియో యాజమాన్య కుటుంబ సభ్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



Sep 13, 2025, 11:37

## రాజీమార్గమే రాజమార్గం

* కొత్తగూడెంలో జాతీయ లోక్ అదాలత్‌కు అనూహ్య స్పందన

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం జిల్లా కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు కక్షిదారుల నుండి విశేషమైన స్పందన లభించింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మొత్తం 11 బెంచీలను ఏర్పాటు చేశామని తెలిపారు. రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం కక్షిదారులందరికీ శ్రేయస్కరమని, ఈసారి లోక్ అదాలత్‌కు పెద్దఎత్తున స్పందన రావడం అభినందనీయమని పేర్కొన్నారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు యంత్రాంగం చేసిన కృషిని ఆయన ప్రశంసించారు.వైవాహిక వివాదాన్ని సఖ్యంగా పరిష్కరించుకుని ఒక్కటైన దంపతులను అభినందిస్తూ ప్రత్యేక అవార్డును అందజేశారు. "చిన్నతగాదాలను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకొని స్నేహపూర్వక వాతావరణంలో జీవించాలి. రాజీమార్గమే నిజమైన రాజమార్గం" అని కక్షిదారులకు సూచించారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతూ, లోక్ అదాలత్‌లో కేసు పరిష్కారమై అవార్డు పాస్ అయితే అది అంతిమ తీర్పు అవుతుందని తెలిపారు. కక్షిదారుల కోసం పులిహోర, మంచినీటి సదుపాయాన్ని ఎస్‌బిఐ వారి సహకారంతో కల్పించారు.ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్లు కె. సాయి శ్రీ, బి. రవికుమార్, వి. వినయ్‌కుమార్, మెండు రాజమల్లు, పి. పివిడి లక్ష్మి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జే. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి బాగం మాధవరావు, చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, సీనియర్‌జూనియర్ న్యాయవాదులు, బ్యాంక్ అధికారులు, పోలీసు అధికారులు, జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కిరణ్ కుమార్, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.




## మహిళలు, బాలికల రక్షణ కోసమే షీ టీం

- ట్రినిటీ విద్యార్థినీలకు అవగాహన సదస్సు
- డివిజన్ షీ టీం ఇన్చార్జ్ ప్రభు చరణ్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: మహిళలు, బాలికల రక్షణ కోసమే షీ టీం ఎల్లవేళలా పనిచేస్తుందని డివిజన్ షీ టీం ఇన్చార్జ్ ప్రభు చరణ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వివిఆర్ ఫంక్షన్ హాల్ లో షీ టీం ఆధ్వర్యంలో ట్రినిటీ స్కూల్ 6నుంచి 10వ తరగతి వరకు విద్యార్థినీలకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ డివిజన్ షీ టీం ఇన్చార్జ్ ప్రభు చరణ్ హాజరై, మాట్లాడారు. బాలికలకు రక్షణే ధ్యేయంగా షీ టీం పని చేస్తుందన్నారు. ఎవరైనా ర్యాగింగ్ చేసినా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా, అసభ్యంగా ప్రవర్తించినా బాలికలు వెంటనే షీ టీంకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇంట్లో ఎలాంటి సమస్యలు ఎదురైనా తల్లిదండ్రులకు తెలియపరచాలని, తల్లిదండ్రుల వల్ల సమస్య పరిష్కారం కాకుంటే స్కూల్ టీచర్ కు తెలియజేయాలని, అప్పటికి సమస్యకు పరిష్కారం కాకుంటే షీ టీంకు తెలియపరచాలని సూచించారు. షీ టీం ఎల్లప్పుడూ బాలికలు, మహిళలకు రక్షణ కవచంగా పనిచేస్తుందన్నారు. బాలికలకు సమాజంలో ధైర్యంగా సమాజంలో మెలగాలని, సమాజంలోని సమస్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే విద్యార్థులలో సోషల్ మీడియాలో ఫోటోలతో డీపీలు పెట్టవద్దని, తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయవద్దని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల గారు మాట్లాడుతూ బాలికలు చదువుకునే విద్యార్థులు విద్యార్థి దశలో విద్యను ఒక తపస్సు లాగా చదివి ఉన్నత పౌరులుగా ఎదిగి తమ తల్లిదండ్రుల పేరు ప్రతిష్టలను పెంపొందించాలన్నారు. సమాజంలో ఉన్నత పౌరులుగా సమాజానికి సేవ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎస్ఐ అజయ్ భార్గవ్, ట్రినిటీ స్కూల్ డైరెక్టర్, స్కూల్ చైర్మన్ కెవిబి కృష్ణారావు, ఉపాధ్యాయులు శివరాణి, శివాని, శ్రీదేవి, అవనిజ, అలివేలు, సౌజన్య, సంధ్యారాణి, ఇందుశ్రీ, వెంకటేష్, నరేష్, బిందు తదితరులు పాల్గొన్నారు.

## పంచశీల పాఠశాలలో ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : మూసాపేటలోని పంచశీల ఉన్నత పాఠశాలలో శనివారం హిందీ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ పాల్గొని హిందీ భాషా ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కట్ట కోసం పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య



ప్రజాస్ఫూర్తి, ఇల్లందు : ఉమ్మడి చల్ల సముద్రం గ్రామపంచాయితీ పరదిలో ని ధనియాలా పాడు పంచాయితీ సేవ్య తండా గ్రామ నివాసి అయినా కునుసోత్ సుమన్ తండ్రి యకాయ అయినా మొన్న రేపలవడా పంచాయతీ లో యూరియా కట్టల కోసం వెళ్లి తోపులాటలో 500 రూపాయలు పోగుట్టుకునాడు. ఇంటికి వచ్చిన తర్వాత యూరియా కట్టలు తెయలేదు అని భార్య భర్తలు గొడవలో సుమన్ అనే వ్యక్తి పురుగుల మందు తాగి చనిపోయారు నీరు పేద కుటుంబం ఒక కొడుకు కూతరు ఉన్నారు ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్ రాజీ మార్గమే రాజ మార్గం

* ఇల్లందు ఎస్ హెచ్ ఓ తాటిపాముల సురేష్



ప్రజాస్ఫూర్తి, ఇల్లందు:నేడు జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి. రాజీ మార్గం రాజమార్గమని, కక్షలు, విద్వేషాలతో ఏమీ సాధించలేరన్నారు. రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో వైవాహిక కుటుంబ తగాదాలు, గృహహింస కేసులు, రోడ్డు ప్రమాద క్లెయిమ్స్, చెక్ బౌన్స్ దావాలు, వాణిజ్య వివాదాలు, ఆస్తి, ఉద్యోగ సంబంధమైన తగాదాలు, రుణ వసూళ్లు, భూమి,ఇల్లు పంపకాలు, భూసేకరణ, భూ ఆక్రమణ, ఇల్లు ఆక్రమణ వంటి పెండింగ్లో ఉన్న ఏ ఇతర సివిల్ కేసులైన పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని తాటిపాముల సురేష్ సూచించారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా 4576 కేసులు పరిష్కారం

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా జరిగిన జాతీయ లోక్ అదాలత్లో మొత్తం 4576 కేసులు పరిష్కారం అయ్యాయి.కొత్తగూడెం సివిల్ కేసులు : 32, మోటార్ వాహన ప్రమాద కేసులు : 24 (మొత్తం పరిహారం రూ.1 కోటి 32 లక్షల 85 వేల), క్రిమినల్ కేసులు : 2023 పిఎల్ సి / బ్యాంకు కేసులు : 278, మొత్తం పరిష్కారం : 2333 కేసులు, ఇల్లందు సివిల్ కేసులు : 12, క్రిమినల్ కేసులు : 363, పిఎల్ సి కేసులు : 132, మొత్తం పరిష్కారం : 507 కేసులు, భద్రాచలం క్రిమినల్ కేసులు : 1106, పిఎల్ సి కేసులు : 74, మొత్తం పరిష్కారం : 1180 కేసులు, మణుగూరు, క్రిమినల్ కేసులు : 489, పిఎల్ సి కేసులు : 67,మొత్తం పరిష్కారం : 556 కేసులు పరిష్కారమయ్యాయి

## ఐ. రాణి కుముదిని మొక్కను అందజేసిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ ఐఏఎస్ (రిటైర్డ్) ఐ. రాణి కుముదిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఇల్లందు సింగరేణి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటుపరం చేస్తే ప్రతిఘటన తప్పదు

* మధ్యాహ్న భోజన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
* ఉత్సాహంగా మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా 3వ మహాసభ




ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే ప్రతిఘటన ఉద్యమాలు తప్పవని ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా హెచ్చరించారు. యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభ సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో శనివారం జరిగింది. మహాసభకు ముఖ్య అతిధులుగా హాజరైన నాయకులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రారంభించిన మధ్యాహ్నభోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే లక్ష్యం నెరవేరదనే ఉద్దేశంతో గౌరవ సుప్రీం కోర్టు ప్రైవేటుకు నిరాకరిస్తూ గైడ్లైన్స్ విడుదల చేసిందని దీన్ని రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా పాటించి సెంట్రలైజ్డ్ కిచెన్ విధాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న కార్మికులకు రూ.10వేల గౌరవ వేతనం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లు కావస్తున్నా ఆ హామీని అమలుచేయకుండా కార్మికులను మోసం చేస్తోందని, వేతన పెంపు హామీని నిలబెట్టుకొని తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ పథకం లక్ష్యం నెరవేరాలంటే స్లాబ్ రేటు రూ.25లకు నిర్ణయించి విడుదల చేయాలని, సాధ్యంకాని పక్షంలో నిత్యావసరాలు, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పనిభద్రత కల్పించేందుకు గుర్తింపు కార్డులతోపాటు, తహసీల్దార్ల ద్వారా ప్రొసీడింగ్ అర్డార్లు ఇచ్చి డ్రస్ కోడ్ అమలు చేయాలని కోరారు. ఏ సంస్థలో లేని విధంగా ప్రభుత్వం ఏడాదికి 10 నెలల వేతనం మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుంటోందని, ఏది సరైంది కాదని, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులను పరిగణలోకి తీసుకొని పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్ మాట్లాడుతూ వంట కార్మికులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద భీమా, టర్మినల్ బెనిఫిట్ అమలు చేయాలని కార్మికులు, కార్మిక సంఘాలు చేస్తున్న డిమాండ్ న్యాయమైందని ఆ దిశగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల సాధన, పరిరక్షణకోసం నిలబడి పోరాడేది ఏఐటీయూసీనేనని, ఏఐటీయూసీ పక్షాన చేరి కార్మికోధమాలకు మరింత బలాన్ని అందించాలని పిలుపునిచ్చారు. మహాసభలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, వేర్పుల మల్లికార్జున్, నిమ్మటూరి రామకృష్ణ, సత్తెనపల్లి విజయలక్ష్మి, దాసుల పుష్పవతి, ఎన్ ప్రభావతి, పైడిపల్లి లక్ష్మి, షహీన్, మంగ, నర్సమ్మ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

- గొరిగే సోములు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: యాదాద్రి భువనగిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు కోరారు. చౌటుప్పల్ మున్సిపల్ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో మహాసభల కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గొరిగె సోములు మాట్లాడుతూ అందమైన భవనాల నిర్మాణంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రీలు, మట్టి పనివారు, రాడ్ బెండింగ్, సెంట్రింగ్, కాంక్రీట్, కార్పెంటర్స్, పెయింటర్స్, ప్లంబర్, టైల్స్, మార్బుల్స్, ఎలక్ట్రిషన్ ల పాత్ర కీలకమన్నారు. నిర్మాణ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న వారిలో అత్యధిక కార్మికులే అనేక కష్టాలు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1996భవన నిర్మాణ కార్మిక చట్టం వచ్చిందన్నారు. ఈ చట్టాన్ని నూతన లేబర్ కోడ్ ల పేరుతో తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఈ కోడ్ ను రద్దుకు భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులను ఐక్యం చేసి నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎండి పాషా, గుణమోని రాములు, కలకుంట్ల శివ, శ్రీరాములు, బత్తుల దాసు, గోశిక కరుణాకర్, ఆదిమూలం నందీశ్వర్, బండారు నరసింహ, తొర్పునూరి మల్లేష్, స్వామి, ఉష్కాగుల శ్రీను, అంజిరెడ్డి, పాండు, కనకయ్య, ఐలయ్య, ధర్మారెడ్డి, ధర్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరినగర్ లో ఏ.ఆర్.క్యాప్చర్ స్టూడియో ప్రారంభం



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరి నగర్ లో కె.అభిషేక్ రెడ్డి ,జి.రాకేష్ ల అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఏ.ఆర్.క్యాప్చర్" స్టూడియో ను శనివారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనలోని భావాలకు భాష్యం చూపే కళ "ఫోటోగ్రఫీ" అని, యువకులు అభిషేక్ రెడ్డి, రాకేష్ ల ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ "ఏ.ఆర్. క్యాప్చర్స్" మరిన్ని శాఖలకు విస్తరిస్తూ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలుకుల జగన్, మాధవరం రోజాదేవి రంగారావు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు మల్లేష్ గౌడ్, అజమ్, మెట్ల శ్రీను, శశిధర్, బండ మహేందర్, వెంకటేష్, యాదగిరి, అమర్నాథ్, లక్ష్మణ్ బక్క, బిఎస్ఆర్ నాని, సయ్యద్ సాజిద్, మనోజ్, విఘ్నేష్, ఖయ్యూమ్, మహిళల నాయకురాలు త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

## క్రమ మద్యం, డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం

గన్‌ఫౌండ్రి : గంజాయి, డ్రగ్స్, నాటుసారా, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని ఆబ్కారీ భవన్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్టీఎఫ్, డీటీఎఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ప్రాణాల రక్షణ బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని.. ఆబ్కారీశాఖ అధికారులకు ఆయుధాలు అప్పగించే విషయమై.. ఇతర రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసి, సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. ఎక్సైజ్‌శాఖ పట్టుకున్న బెల్లాన్ని రైతులకు సేంద్రియ ఎరువుల తయారీకి ఇచ్చేలా మార్గదర్శకాలను రూపొందించాలని సూచించారు. నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం పట్టుకున్నప్పుడు వాటిని వినియోగించుకునేందుకు ఉన్న అవకాశాలు, అడ్డంకులను పరిశీలించాలన్నారు. నాచారం, చర్లపల్లి తదితర ప్రాంతాల్లో అక్రమ పరిశ్రమలను తనిఖీలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించాలన్నారు.






## విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది

* బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాల నందు కుత్బుల్లాపూర్ మండల్ రికగ్నిస్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ కరెస్పాండెంట్స్ అవార్డ్ సెరెమొని 2025 వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభోత్సవంగావించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమాజంలో బాలికల విద్యా ప్రాముఖ్యతతో పాటు పలు అంశాలపై చిన్నారులు చేసిన నాటకాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించి సన్మార్గం చూపించే దైవం గురువు అని అన్నారు. గురువులను సత్కరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కరెస్పాండెంట్లను ఎమ్మెల్యే చేతులమీదుగా సత్కరించారు. అనంతరం ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ని కార్యక్రమ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంఈవో రమేష్, క్యూఎంఆర్ఎస్ఎంఎ అధ్యక్షులు శివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.మల్లేశం, ప్రెసిడెంట్ మహేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు అల్తాఫ్ హుస్సేన్, మాజీ వైస్ ప్రెసిడెంట్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భూమికి రిజిస్ట్రేషన్ చేసుకొని డబ్బులు ఇవ్వని వ్యక్తిపై కేసు

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: వ్యవసాయ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకొని డబ్బులు ఇవ్వడం లేదని ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మంద మల్లారెడ్డి అనే వ్యక్తి హైదరాబాద్‌కు చెందిన ఇ.స్వామి అనే వ్యక్తిపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నట్లు ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ తెలిపారు. బాధితుడు మల్లారెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మల్లారెడ్డికి కొండాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 376, 375, 377లలో మొత్తం 5.29ఎకరాల వ్యవసాయ భూమి ఉందని తెలిపారు. ఆ భూమిలో నుంచి 5.13 ఎకరాల భూమిని 17.06.2024న హైదరాబాద్‌కు చెందిన ఇ.స్వామి అనే వ్యక్తి ఎకరానికి రూ.37లక్షల చొప్పున మొత్తం డబ్బులు ఇచ్చి కొనుగోలు చేశాడని తెలిపారు. అదే రోజు రిజిస్ట్రేషన్ సమయంలో మిగిలిన 16గుంటల భూమిని కూడా కొంటామని డబ్బులు రిజిస్ట్రేషన్ అయిన తరువాత ఇస్తానని చెపిప స్వామి నాకు స్టాంప్ పేపర్ మీద వ్రాసి ఇచ్చాడని, అతని మాటలు నమ్మి మిగిలిన 16గుంటల కలిపి మొత్తం 5.29ఎకరాల భూమిని స్వామి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించానని తెలిపారు. అతనికి పట్టా కాగితాలు కూడా వచ్చాయని, ఆ తర్వాత 16గుంటల భూమికి సంబంధించి రూ.14.81లక్షలు ఇవ్వమని స్వామిని అడుగగా, ఇస్తానని చెబుతూ కాలయాపన చేస్తూ ఇవ్వడం లేదని తెలిపారు. 06.04.2025న అతని ఆఫీస్ వద్దకు వెళ్లి తన డబ్బులు అడుగగా ఇవ్వం, ఏం చేసుకుంటారో చేసుకోమంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన స్వామిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదు

* సిందం శ్రీకాంత్.

హైదరాబాద్, (ప్రజాస్ఫూర్తి) : బి.ఆర్.ఎస్ పార్టీ టికెట్ మీద గెలిచిన కొందరు ఎమ్మెల్యేలు పార్టీ ఓడిపోగానే తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కొరకు పార్టీకి వెన్నుపోటు పొడిచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని, తమకు ఓటు వేసిన ప్రజలు చూస్తున్నారని కూడా సిగ్గు లేకుండా మీడియా ముందుకు వచ్చి మరీ పార్టీ మార్చామని ప్రకటించారు,ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ ఫిర్యాదుతో అనార్హత వెయిట్ పడుతుందని భయంతో శాసనసభ స్పీకర్స్ కి తప్పుడు ప్రమాణ పత్రాలు సమర్పించి,ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు అనే కనీసం ఇంగితం కూడా లేకుండా మేము బి.ఆర్.ఎస్ పార్టీ లోనే ఉన్నామని పార్టీ మారలేదని బుకాయించడం సిగ్గుచేటని బి.ఆర్. ఎస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది సిందం శ్రీకాంత్ అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ మీద నమ్మకముతో వాళ్లకు ఓటు వేసిన గెలిపించిన ప్రజలను మోసం చేయడమే కాక,ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసినట్టు అని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. పార్టీ ఫిరాయించిన వారికి ఎమ్మెల్యేలుగా కొనసాగే నైతిక హక్కు లేదని,10 ఎమ్మెల్యేలు అందరూ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.పార్టీ మారిన ఎమ్మెల్యేలు నిజంగానే బిఆర్ఎస్ పార్టీలో ఉంటే , పార్టీ రజతో సభకు ఎందుకు హాజరు కాలేదని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు జెండా ఎందుకు ఎగరవేలేదని, తెలంగాణ భవాని లో ఏర్పాటుచేసిన పార్టీ మీటింగ్లకు కి ఎందుకు రావట్లేదని, కాంగ్రెస్ ఫ్లెక్సీ లలో వారి ఫోటోలు ఎందుకు వేయించుకుంటున్నారు ఆయన నిలదీశారు. ఇప్పటికైనా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు కు ఏమాత్రం ప్రజల మీద ప్రజాస్వామ్యం మీద గౌరవం ఉన్న , వారు వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## గద్వాల గర్జన కు తరలివెళ్ళిన బీఆర్ఎస్ నేతలు



హైదరాబాద్, (ప్రజాస్ఫూర్తి) : గద్వాల గర్జన భారీ బహిరంగ సభకు శనివారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హైదరాబాద్ లోని తన నివాసం నుండి బయలుదేరుతున్న సందర్భంగా వారి నివాసంలో ఘట్కేసర్ మాజీ జెడ్పిటిసి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మాజీ మెంబర్ మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోరెముల మాజీ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్ కలిసి వారితోపాటు కాన్వాయ్ లో సభకు బయలుదేరారు.

## మట్టి పాత్రలతో.. ఆరోగ్యానికి మేలు

- ఎడ్ల హిమబిందురెడ్డి





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: మట్టి పాత్రలలో ఆహారాన్ని భుజిస్తే.. ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని బచ్పన్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ ఎడ్ల హిమబిందురెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం రత్నానగర్ లోని బచ్పన్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు సాంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా విద్యార్థులకు శనివారం ప్రాజెక్టు వర్క్ ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు వర్క్ లో భాగంగా కుమ్మరులో మట్టితో చేసిన పాత్రలు, కుండలు తయారు చేసే విధానాన్ని చూపించారు. మట్టి పాత్రల ఆవశ్యకతను వివరించారు. మట్టి పాత్రలలో భుజిస్తే, పానీయాలను తాగితే కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎడ్ల హిమబిందు రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్, స్టీల్ వస్తువులతో పోల్చితే మట్టి పాత్రలో పర్యావరణానికి మేలు చేస్తాయన్నారు. మట్టితో చేసిన పాత్రలు పర్యావరణంతో పాటు మానవ ఆరోగ్యానికి సైతం లాభదాయకమన్నారు. మట్టి పాత్రలో భుజిస్తే శరీరానికి పోషకాల అందడమే కాకుండా ప్రకృతి సిద్ధమైన రుచి సైతం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సామ యాదిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో చర్చలు నిర్మాణాత్మకంగా జరగాలి

* శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



హైదరాబాద్: బెంగళూరులో జరుగుతున్న 11వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ) ఇండియా రీజియన్ కాన్ఫరెన్స్‌లో శనివారం రాష్ట్రం నుంచి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాశ్, శాసనసభ కార్యదర్శి నరసింహాచార్యులు పాల్గొన్నారు. సీపీఏ సమావేశాల్లో చర్చల సందర్భంగా ''ప్రజల నమ్మకాన్ని పెంపొందించడానికి చట్టసభలు కృషి చేయడం, ప్రజా ఆకాంక్షలను నెరవేర్చడం'' అనే అంశంపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ.. ''ప్రజాస్వామ్యంలో చట్టసభలు ప్రజలకు దేవాలయాలు. ఇక్కడ జరిగే చర్చలు ప్రజల ఆకాంక్షలకు ప్రతీక. చర్చలు నిర్మాణాత్మకంగా జరగాలి. రాష్ట్రంలో శాసనసభ సమావేశాలు అర్ధరాత్రి వరకు జరిగాయి. ప్రతి శాసనసభలో సంవత్సరంలో విధిగా ఎన్ని రోజుల సమావేశాలు జరగాలనేది నిర్ణయించాలి. నూతన సభ్యులకు అవగాహన, శిక్షణ తరగతులను నిర్వహించాలి'' అని సూచించారు.

# బీఆర్‌ఎస్‌లోనే ఉన్నానన్న ఎమ్మెల్యే సభకు ఎందుకు రాలేదు?.. కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం కేటీఆర్ జోగులాంబ గద్వాల జిల్లాలో కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడారు. గద్వాలను అభివృద్ధి చేసింది కేసీఆరే అని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉమ్మడి పాలమూరు పచ్చగా మారిందని తెలిపారు. 'కాంగ్రెస్‌లో చేరబోనని ప్రస్తుత గద్వాల ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్‌లో చేరాల్సిన పరిస్థితే వస్తే తల రైలు కింద పెడతానని కూడా కూడా పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు. ఇప్పుడు ఆయన ఏ పార్టీతో కలిసి పనిచేస్తున్నారో అందరికీ తెలుసు. ప్రజల నుంచి కోర్టుల నుంచి మొట్టికాయలు వస్తుండటంతో ఇప్పుడు బీఆర్ఎస్‌లోనే ఉన్నానని మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్‌లోనే ఉండి ఉంటే.. ఇప్పుడు ఈ సభకు ఎందుకు రాలేదు. ఏది చెబితే అది నమ్మడానికి ప్రజలేం అమాయకులు కాదు. ఆరు నుంచి తొమ్మిది నెలల్లో తప్పకుండా గద్వాలలో ఉప ఎన్నిక రావడం ఖాయం. ఇక్కడ బీఆర్ఎస్ మళ్లీ గెలవడం ఖాయం. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టు సీరియస్‌గా ఉంది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయక తప్పదు' అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.



## గ్రూప్ 1 పోస్టుల వ్యవహారం.. అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం సిగ్గుచేటు

హైదరాబాద్: గ్రూప్ 1 పోస్టులకు రూ.లక్షలు లంచం తీసుకున్నట్లు ఆరోపణలున్నాయని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అభ్యర్థులను మంత్రులు, అధికారులు రూ.లక్షలు లంచం అడిగారన్నారు. ఈ అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1 జవాబు పత్రాలను పునర్ మూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం సిగ్గుచేటన్నారు. తప్పు దిద్దుకోకుండా అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం సరికాదని చెప్పారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారని



ఆరోపించారు. నిరుద్యోగుల తరపున తమ పార్టీ పోరాటం చేస్తుందని చెప్పారు. అసెంబ్లీలో నిలదీసి న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

## శంకర్‌పల్లి దారి దోపిడీ కేసు.. ప్రధాన సూత్రధారి వ్యాపారి కారు డ్రైవరే!

హైదరాబాద్: శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారి దోపిడీకి పాల్పడిన ఘటనలో పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. జడ్చర్లలో శుక్రవారం అర్ధరాత్రి నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి స్టీల్ వ్యాపారి డ్రైవర్ మధు అని గుర్తించారు. వికారాబాద్ వెళ్లి నగదు తీసుకొస్తున్న విషయాన్ని మధు తన గ్యాంగ్‌కు చెప్పాడు. అనంతరం మధు, సాయిబాబాపై దాడి చేసినట్లు నటించి దుండగులు నగదు బ్యాగుతో పరారయ్యారని పోలీసులు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా కీసరకు చెందిన స్టీల్ వ్యాపారి రాకేశ్ అగర్వాల్ వికారాబాద్‌లో తనకు రావాల్సిన రూ.40 లక్షల కోసం డ్రైవర్ మధు, సహాయకుడు సాయిబాబాను శుక్రవారం ఉదయం పంపారు. వారిద్దరూ డబ్బు తీసుకొని కారులో తిరుగు ప్రయాణమయ్యారు. శంకర్‌పల్లి మండలం



హుస్సేన్‌పూర్‌పర్వేద గ్రామాల మార్గంలోకి రాగానే ఓ కారు వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. ఆ తర్వాత నిందితులు.. తుపాకీ, కత్తితో బెదిరించి డబ్బులు దోచుకెళ్లారు. అయితే కొద్దిదూరం వెళ్లాక నిందితుల కారు బోల్తాపడటంతో రూ.8.5 లక్షలు వదిలేసి మిగిలిన డబ్బుతో పరారయ్యారు. నిందితుల కోసం పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టి పట్టుకున్నారు.

## మావోయిస్టు సుజాతక్క జనజీవన ప్రవంతిలోకి వచ్చారు.. రూ.25 లక్షల రివార్డు ఇస్తున్నాం

**: డీజీపీ**

హైదరాబాద్: మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు, పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఎలియాస్ సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. గద్వాల ప్రాంతానికి చెందిన ఆమె ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయకురాలు. పశ్చిమబెంగాల్‌లో 2011 జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కిషన్‌జీ భార్య ఆమె. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇన్‌ఛార్జిగా ఉన్నారు. 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్న ఆమెపై రూ.కోటి రివార్డు ఉంది. సుజాతక్క లొంగుబాటు వివరాలను డీజీపీ జితేందర్ వెల్లడించారు. ''ఆమె స్వస్థలం గద్వాల జిల్లా గట్టు మండలం పెంచికలపాడు. ఆమె మొదట్లో ఆర్ఎస్‌యూ, జన నాట్యమండలిలో పని చేశారు. 1996లో



కమాండర్‌గా విధులు నిర్వహించారు. 2001లో రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా పనిచేశారు. అనారోగ్య కారణాలతో సుజాతక్క బయటికి వచ్చారు. ఆమెకు రూ.25 లక్షల రివార్డు అందిస్తాం. మావోయిస్టులు జనజీవన ప్రవంతిలోకి రావాలని ఆహ్వానిస్తున్నాం. మావోయిస్టులు చాలా మంది లొంగిపోతున్నారు'' అని జితేందర్ తెలిపారు.

## డిండికి నీటి తరలింపును అడ్డుకుంటాం

* రైతుల కోసం చావడానికైనా సిద్ధం
* రాజకీయంతో వ్యాపారం చేయొద్దు
* మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నాగం జనార్ధన్ రెడ్డి

నాగర్ కర్నూల్ : పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకం రిజర్వాయర్ కు గండి కొట్టి 50 టీఎంసీల నీటిని డిండి ప్రాజెక్టుకు తరలించేందుకు ప్రభుత్వం జీవోను విడుదల చేసిందని, తన ప్రాణాలు ఫణంగా పెట్టైనా డిండికి నీటి తరలింపును అడ్డుకుంటానని మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లా కేంద్రలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 36 లక్షల ఎకరాలకు సాగుభూమి ఉంది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రస్తుతం 7 లక్షల ఎకరాలకు మాత్రమే నీరు అందుతుందని మండిపడ్డారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో మూడు మోటార్లు మాత్రమే పని చేస్తున్నాయని, మిగతా రెండు పనిచేయక సంవత్సరం కాలం పూర్తయినా నేటి వరకు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని



ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లమల బిడ్డనని చెప్పుకునే ముఖ్యమంత్రి రైతులను ఎందుకు మోసం చేస్తున్నావ్ అని ప్రశ్నించారు. ఎట్టి పరిస్థితుల్లో డిండి ప్రాజెక్టుకు గండి కొట్టేది లేదనీ హెచ్చరించారు. రైతుల కోసం చావడానికైనా సిద్ధమని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. మీ రాజకీయ స్వార్థం మాని రైతులకు న్యాయం చేయండి అని మొరపెట్టుకున్నారు. కాంగ్రెస్ పాలన వచ్చింది రైతులు రోడ్డు మీదకు వచ్చి ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందని వాపోయారు. ఓ మంత్రి మాట్లాడుతూ... మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుందో రాదో నాకు తెలియదు.. అని అంటుండు ఆ మంత్రిపై అతనికే నమ్మకం లేదా అని మంత్రి జూపల్లిని ఉద్దేశించి చురకలంటించారు. రాజకీయాలకతీతంగా నీటిని తరలించకుండా అడ్డుకోవాలని సూచించారు. రాష్ట్రంలో కొందరు నాయకులు రాజకీయంతో వ్యాపారం చేస్తున్నారని ఇలాంటివి మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు అర్థం రవి, తిమ్మాజిపేట పాండు, ఐతోల్ లక్ష్మయ్య, బాల గౌడ్, భీముడు, తదితరులు పాల్గొన్నారు.




## గ్రూప్Iపై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు
## పోలీసులకు దయాకర్ ఫిర్యాదు

హైదరాబాద్: గ్రూప్I పరీక్షపై మాజీ మంత్రి కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చనగాని దయాకర్ మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలను ఖండిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్‌పై ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. డబ్బులకు గ్రూప్ I పోస్టులు అమ్ముకున్నట్టు ఆధారాలు ఉంటే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

## పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

* పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
* రాజకీయ ఉనికి కోసమే ప్రతిపక్షాల ఆరోపణలు
* రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

వరంగల్ బ్యూరో : రాష్ట్రంలోని పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. హనుమకొండ రామ్ నగర్ లోని తమ నివాసంలో శనివారం ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరించారు. గత ప్రభుత్వం అభివృద్ధిని రంగురంగుల బ్రోచర్లలో వీడియోలో చూపెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని క్షేత్రస్థాయిలో చేసి చూపెడుతుందని మంత్రి సురేఖ తెలిపారు. ప్రతిపక్షాలు వాళ్ల రాజకీయ ఉనికి కోసమే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయన్నారు. ఇక్కడ జరిగే అభివృద్ధి మాత్రం వాళ్ల కళ్ళకు కనిపించడం లేదని అన్నారు.ప్రజా సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారం



చూపడం ప్రజాపాలనకు నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏ సమస్యలు ఉన్న ప్రజలు నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చునని ప్రజలకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ఇంటర్ బోర్డు స్థలాల కబ్జా.. అక్రమ నిర్మాణాలను కూల్చేసిన హైడ్రా

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధి సర్వే నంబర్ 217లోని 12 ఎకరాల భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. 2011లో ఈ భూములను బోర్డు ఆఫ్ ఇంటర్‌మీడియట్‌కు ప్రభుత్వం కేటాయించింది. వీటిని ఇటీవల ఓ నిర్మాణ సంస్థ కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టింది. ఈక్రమంలో ఫిర్యాదు అందుకున్న హైడ్రా చర్యలు తీసుకుంది. శనివారం పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసింది.



## మానుకోటలో భారీ సైబర్ మోసం!

మహబూబాబాద్: మానుకోట పట్టణ కేంద్రంలో భారీ సైబర్ మోసం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బిట్ కాయిన్ ట్రేడింగ్ లో పెట్టుబడి పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయని నమ్మించి ఆశ చూపి ఓ మెడికల్ షాప్ యజమాని నుండి సైబర్ నేరగాళ్లు రూ.32లక్షల53వేల447 స్వాహా చేశారు. మహబూబాబాద్ పట్టణ సీఐ గట్ల మహేందర్ రెడ్డి వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన ఓ వ్యక్తికి వాట్సాప్ ద్వారా మ్యారేజ్ బ్యూరో పేరిట సందేశాన్ని పంపి బురిడీ కొట్టించే ప్రయత్నం చేయగా అది విఫలమవడంతో అదే వాట్సాప్ నెంబర్ నుంచి బిట్ కాయిన్ ట్రేడింగ్ గురించి వివరించి ఇందులో ఎక్కువ పెట్టుబడి పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పి లింక్ పంపించారు. దీంతో ఆయన ఆ లింక్ ద్వారా బిట్ కాయిన్ ట్రేడింగ్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకున్నారు. సైబర్ మోసగాళ్లు చెప్పిన విధంగా మొదట రూ. 50 వేలు, ఆ తర్వాత రూ.ఐదు లక్షలు పంపించారు. బాధితుడి వాలెట్లో రూ.10 లక్షలున్నట్లు చూపించి నమ్మబలికారు. నిజమేనని నమ్మిన బాధితుడు పలు దఫాలుగా వారు చెప్పిన విధంగా వివిధ బ్యాంకుల ఖాతా నంబర్లకు మొత్తం రూ.32,53,447 పంపించారు. బాధితుడి ఖాతాల్లో డబ్బులు జమ చేయకుండానే మరింత సొమ్ము అడుగుతుండటంతో అనుమానం వచ్చి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయానని గ్రహించి వెంటనే మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# చిన్న విషయాలే అని వదిలేస్తే.. కుర్చీకే ఎసరు: నేపాల్ సంక్షోభంపై యోగి వ్యాఖ్యలు

జెన్‌జడ్ నిరసనకారుల ఆందోళనతో నేపాల్ హింసాత్మక ఘటనలు చవిచూసింది. కేపీ శర్మ ఓలీ తన ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. పలువురు రాజకీయ నేతలు ప్రాణభయంతో పరుగులు తీశారు. ఈ నేపథ్యంలో శనివారం ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. చిన్న సమస్యలే కదా అని నిర్లక్ష్యంతో వ్యవహరించొద్దని సూచించారు. లఖ్‌నవూలోని రామ్ మనోహర్ లోహియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఐదవ స్నాతకోత్సవంలో యోగి మాట్లాడారు. ''నేపాల్ చవిచూసిన దానిని మనం కచ్చితంగా గమనించాల్సిందే. సోషల్ మీడియాను లెక్కచేయకపోవడం వల్ల ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయో చూడండి. అభివృద్ధికి విఘాతం కలిగించే నిర్లక్ష్యం ఇప్పుడు వారు ఎదుర్కొంటున్న పరిస్థితికి కారణమైంది. చిన్న చిన్న విషయాలే అని వదిలేస్తే.. అవన్నీ పెద్ద సమస్యలుగా



మారిపోతాయి. చిన్న విషయాలపైనా దృష్టిసారిస్తూ.. కొత్తగా ఎదురయ్యే పరిస్థితులకు మనల్ని మనం సిద్ధం చేసుకోవాలి'' అని సూచించారు. రాజకీయ నేతగా మారిన ఒకప్పటి రెబల్ అయిన కేపీ శర్మ ఓలి.. నేపాల్‌లో రాజకీయ స్థిరత్వం సాధించలేకపోయారు. అనేక ప్రభుత్వాల్లో భాగం పంచుకున్న ఆయన.. తన చర్యలతో తొందరగానే పదవి నుంచి దిగిపోవాల్సి వచ్చింది. సామాజిక మాధ్యమాలపై నిషేధం, అవినీతి భూతం ఆయన పదవికి ఎసరు తెచ్చింది. ఆయనతో పాటు పలువురు మంత్రులు రాజీనామా చేశారు. కొందరిపై నిరసనకారులు దాడులకు కూడా పాల్పడ్డారు. హింసాత్మక అల్లర్ల అనంతరం నేపాల్‌లో తాత్కాలిక ప్రభుత్వానికి ప్రధానిగా మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కీ బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఆమెకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. పొరుగుదేశంలోని ప్రజల శాంతి, పురోగతికి భారత్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని మద్దతు పలికారు.



## సముద్ర అధ్యయనానికి.. సరికొత్త సాంకేతికత

చెన్నై: సముద్ర గర్భంలోని రహస్యాలను తెలుసుకునేందుకు కొత్త పద్ధతులపై పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే చెన్నైలోని 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ' (NIOT).. 'బోట్ బేస్డ్ రియల్ టైమ్ టోవ్డ్ ప్రొఫైలింగ్ ఓషన్ అబ్జర్వేషన్ సిస్టమ్' అనే కొత్త సాంకేతికతను అభివృద్ధి చేసింది. ఫిషింగ్ బోట్లను ఉపయోగించి ఈ స్వదేశీ టెక్నాలజీ సాయంతో సముద్ర గర్భంలోని సమాచారాన్ని సేకరించవచ్చని ఎన్ఐఓటీ డైరెక్టర్ బాలాజీ రామకృష్ణన్ తెలిపారు. సముద్ర వాతావరణం, జీవరాశులు, ఖనిజాలు తదితర సమాచారాన్ని సేకరించి.. అధ్యయనం చేసేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో సమాచార సేకరణకు గతంలో స్థిరమైన లేదా లంగరు వేసిన భారీ పరిశోధనా నౌకలు అవసరమయ్యేవి. అయితే, కొత్త టెక్నాలజీతో తీర మైదాన ప్రాంతాలు, నదీ ముఖద్వారాల వద్ద కూడా తక్కువ నిర్వహణ ఖర్చులతో కచ్చితమైన డేటాను పొందొచ్చని బాలాజీ రామకృష్ణన్ చెప్పారు. దీని కోసం రూపొందించిన ప్రత్యేక పరికరాన్ని బోటులో ఇన్‌స్టాల్ చేసి.. సముద్రంలోకి వెళ్లాక యాక్టివేట్ చేయాల్సి ఉంటుందన్నారు. వర్షపాతానికి సంబంధించిన వివరాలను కూడా తెలుసుకోవచ్చన్నారు. తమిళనాడులోని ఎన్నూర్ సముద్ర తీరంలో దీన్ని విజయవంతంగా పరీక్షించినట్లు తెలిపారు.

# కళ్లముందే కొట్టుకుపోయిన స్నేహితుడు..

## కుమారుడి కోసం తండ్రి గాలింపు

ఉదయ్‌పూర్: రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌ను ఇటీవల భారీ వర్షాలు ముంచెత్తాయి. ఈ క్రమంలో అక్కడి అయాద్ నది ప్రవాహంలో చిక్కుకున్న ఇద్దరు యువకుల్లో ఒకరిని రెస్క్యూ బృందాలు కాపాడగా.. మరో యువకుడు మాత్రం అప్పటికే గల్లంతయ్యాడు. ఇప్పటికీ అతడి ఆచూకీ లభించలేదు. కుమారుడి కోసం ఆ యువకుడి తండ్రి దాదాపు 20కి.మీ కాలినడకన వెళ్తూ ముమ్మరంగా గాలిస్తున్నాడు. ఉదయ్‌పూర్‌లోని సుఖాదియా నగర్‌కు చెందిన రవి ఖోఖర్ (33), సంజయ్ (23)లు సెప్టెంబర్ 6న ఇంటి సమీపంలోని ఓ ఆలయానికి వెళ్లారు. నది దాటుతున్న సయమంలో ఎగువన ఫతేసాగర్ గేట్లు తెరవడంతో ఉద్ధృతి పెరిగింది. దీంతో ప్రవాహం మధ్యలో ఉన్న ఓ బండరాయిపై



వీరిద్దరూ నిలబడి ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నం చేశారు. సంజయ్ పట్టుతప్పకుండా నిలబడగా.. రవి మాత్రం కాలు జారి వరదలో కొట్టుకుపోయాడు. దీంతో షాక్‌కు గురైన సంజయ్ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వేచిచూశాడు. దాదాపు 8గంటలు శ్రమించిన తర్వాత డ్రోన్లు, తాళ్లు, లైఫ్ జాకెట్ల సాయంతో అతికష్టం మీద రెస్క్యూ బృందాలు అతడిని రక్షించాయి. ఈ ఘటన జరిగి వారం గడుస్తున్నా రవి ఆచూకీ మాత్రం ఇంకా లభించలేదు. అతడి తండ్రి రమేష్.. నిత్యం 15 నుంచి 20 కి.మీ కాలినడకన వెళ్తూ ప్రవాహ మార్గంలో కుమారుడి కోసం గాలిస్తున్నాడు. దాదాపు 50 మంది స్థానికులు కూడా అతడికి సాయం చేస్తున్నారు. కనీసం తన కుమారుడి మృతదేహం లభించినా చాలంటూ రమేష్ కన్నీటి పర్యంతమవుతున్నాడు. మరోవైపు కళ్లముందే కొట్టుకుపోయిన స్నేహితుడిని కాపాడుకోలేకపోయాయని సంజయ్ వాపోయాడు.

## మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదు..

# మోదీ మణిపుర్ పర్యటనపై ప్రియాంక విమర్శలు

జాతుల మధ్య ఘర్షణ జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ మణిపుర్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన పర్యటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మణిపుర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్టకరమన్నారు. భారత్‌లోని ప్రధానమంత్రుల సంప్రదాయం ఇది కాదంటూ విమర్శించారు. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే



అక్కడికి వెళ్తారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారని తెలిపారు. కానీ, మోదీ మాత్రం రెండేళ్ల తర్వాత దీన్ని పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఇప్పటికే అక్కడ పర్యటించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇక, మోదీ పర్యటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న మోదీ మిజోరం రాజధాని ఆయిజోల్ కేంద్రంగా రూ.8,071 కోట్లతో కొత్తగా నిర్మించిన 51.38 కి.మీ. పొడవైన రైలు కారిడార్‌ను ప్రారంభించారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది.




# రాకెట్లకూ 'దుస్తులు' కుట్టాడు.. 'ఇస్రో' మెప్పు పొందాడు!

తిరువనంతపురం: మనుషులకే కాదు.. రాకెట్లకూ 'దుస్తులు' కుట్టారు. టైలరింగ్‌లో తనదైన పనితీరుతో ఇస్రో శాస్త్రవేత్తల్లో ఆదరణ పొందారు. ఆయనే కేరళ నెడుమంగడ్‌లోని వాండా జంక్షన్‌కు చెందిన దర్జీ మోహనన్ (67). అనారోగ్య సమస్యలతో ఇటీవల తుదిశ్వాస విడిచిన ఆయనకు ఇస్రో సిబ్బంది నివాళులర్పించారు. ఓ దర్జీగా దేశ అంతరిక్ష కార్యక్రమాలకు ఆయన అందించిన ప్రత్యేక సేవలను గుర్తుచేసుకున్నారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ 1987లో కేరళలోని వలియమాలలో తన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. అప్పటికే మోహనన్ వాండా జంక్షన్‌లో ఓ చిన్న టైలర్ దుకాణం నడిపేవారు. 1995 నుంచి ఇస్రో ఉద్యోగులకు దుస్తులు కుట్టడం ప్రారంభించారు. అత్యుత్తమ పనితీరుతో అనతికాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కొన్నాళ్లకు అంతరిక్ష పరిశోధనల్లో ఉపయోగించే పరికరాల విడిభాగాలకూ ఆయన సేవలు విస్తరించాయి. రాకెట్ భాగాలు, ఇతర విడిభాగాలను కప్పి ఉంచేందుకు ఉపయోగించే వస్త్రాలను కుట్టడం ప్రారంభించారు. టైలరింగ్ విషయంలో సాధారణ వాటితో పోలిస్తే ఇస్రో అవసరాలు, ఉపయోగించే మెటీరియల్ ఎంతో భిన్నం. దీనికి అనుగుణంగా ఆయన తనను తాను మెరుగులు దిద్దుకున్నారు. రాకెట్ ప్రయోగాల సమయంలో శాస్త్రవేత్తల కోసం ప్రత్యేకంగా రూపొందించిన యూనిఫాంలు విస్తృత గుర్తింపు పొందాయి. పెద్దగా చదువు లేకపోయినా.. పని విషయంలో తన తండ్రి నిత్య విద్యార్థిగా ఉండేవారని మోహనన్ కుమారుడు రాజేశ్ చెప్పారు.

## ఓటరు సర్వేపై ఆదేశాలు..

# మా అధికార పరిధిని అతిక్రమించడమే: ఈసీ

బిహార్‌లో ఎన్నికల కమిషన్ ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా ఈ కసరత్తు చేపట్టేందుకు ఎన్నికల సంఘం సన్నద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌ను నిర్వహించాలని సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌కు వ్యతిరేకంగా ఎన్నికల కమిషన్ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. రాజ్యాంగానికి అనుగుణంగా ఎన్నికల జాబితా సవరణ, ఎన్నికల ప్రక్రియను చేపట్టే ప్రత్యేక అధికారం తమకు ఉందని ఈసీ పేర్కొంది. అలాంటప్పుడు దేశవ్యాప్తంగా ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వేను చేపట్టాలంటూ నిరంతరం ఆదేశాలు ఇవ్వడం.. తమ అధికార పరిధిని అతిక్రమించడమే అవుతుందంటూ ఈసీ వ్యాఖ్యానించింది. ప్రతి సాధారణ, శాసనసభ ఎన్నికలకు ముందు అక్కడ ఉన్న ఓటర్ల జాబితాలలోని ఖాళీలను భర్తీ చేయాల్సిన బాధ్యత తమకు ఉంటుందని.. అందువల్లే బిహార్ ఎన్నికలకు ముందు ప్రత్యేక సమగ్ర సవరణను నిర్వహించామని సుప్రీంకు తెలిపింది. ఓటర్ల జాబితా స్వచ్ఛత, సమగ్రతను కాపాడుకోవడం తన చట్టబద్ధమైన బాధ్యత అని.. ప్రస్తుతం తాము అదే నిర్వహిస్తున్నామని స్పష్టం చేసింది. బిహార్‌లో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణను సవాల్ చేస్తూ దాఖలైన 10కి పైగా పిటిషన్లను ఈనెల 10న సుప్రీంకోర్టు విచారించింది. ఈ ప్రక్రియను చేపట్టే రాజ్యాంగబద్ధమైన అధికారం ఈసీకి ఉందని స్పష్టంచేసింది. అయితే, ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనున్న తరుణంలో దీన్ని చేపట్టడం సమర్థనీయం కాదని అభిప్రాయపడింది. అదే సమయంలో దీనిపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఆ ప్రక్రియను కొనసాగించవచ్చని చెబుతూనే.. ఓటర్ల గుర్తింపునకు పరిశీలించే పత్రాల జాబితాలో ఆధార్, రేషన్, ఓటరు ఐడీ కార్డునూ చేర్చాలని ఈసీకి సూచించింది. బిహార్ తర్వాత దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తామని ఈసీ ఇప్పటికే పేర్కొన్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.




దీంతో ఈ ఏడాది చివర్లోనే ఈసీ ఈ ప్రక్రియ ప్రారంభించే సూచనలు కన్పిస్తున్నాయి. అక్రమ వలసదారులను తొలగించడంతో పాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. కాగా బిహార్‌లో ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఈసీ ఈ ప్రక్రియ నిర్వహించడంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో తమపై దాఖలైన పిటిషన్‌లపై ఎన్నికల అధికారులు కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు.

# సొంతింటి కలను కాపాడేందుకు 'ఫండ్'.. కేంద్రానికి సుప్రీం సూచన

పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది.

### మౌన ప్రేక్షకుడిగా ఉండొద్దు..

రెరాను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

# డిజిటల్ అరెస్ట్.. వృద్ధుడి నుంచి రూ.3.72 కోట్ల దోపిడీ

డిజిటల్ అరెస్ట్.. ఈ మధ్య సైబర్ నేరగాళ్లు అనుసరిస్తున్న కొత్త పంథా. కేసుల్లో ఇరుక్కున్నారంటూ నమ్మించి వారిని భయపెట్టి, ఒత్తిడికి గురిచేస్తారు. దాన్ని ఆసరాగా తీసుకొని ఆ తర్వాత డబ్బులు దండుకుంటారు. ఇలాంటి వాటిపై అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నా.. ఇంకా పలువురు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని మోసపోతున్నారు. తాజాగా కేరళలోని కొల్లాంలో 79 ఏళ్ల వృద్ధుడిని సైబర్ నేరగాళ్లు మోసగించారు. కొల్లం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దక్షిణ కేరళ జిల్లాలోని ఓ వృద్ధుడికి జులై 7న వాట్సప్‌లో వీడియో కాల్ వచ్చింది. కాల్ చేసిన వ్యక్తి తనను తాను బీఎస్ఎన్ఎల్ అధికారిగా పరిచయం చేసుకున్నాడు. అక్రమ కార్యకలాపాలకు మొబైల్ నంబరు వినియోగించినందుకు ముంబయి సైబర్ పోలీసులు ఈ నంబర్‌ను ట్రాక్ చేస్తున్నట్లు



తెలిపాడు. కొద్దిసేపటికి దుండగులు పోలీసు దుస్తుల్లో వాట్సాప్ వీడియో కాల్ చేసి తాము ముంబయి సైబర్ పోలీసులమని పేర్కొంటూ.. నకిలీ అరెస్టు వారెంట్ జారీ చేశారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడినందుకు డిజిటల్ అరెస్టు చేశామని వృద్ధుడిని బెదిరించారు. ఇందుకుగాను వీడియో కాల్ ద్వారా వర్చువల్ కోర్టు ముందు హాజరుకావాలని ఆదేశించారు. బాధితుడు వారు చెప్పినట్లు చేయగా.. వాట్సాప్ కాల్‌ను కట్ చేయకుండా దర్యాప్తు అధికారి నిఘాలో ఉండాలనే షరతుతో వర్చువల్ కోర్టు అతడికి బెయిల్ మంజూరుచేసింది. ఎక్కడికీ వెళ్లొద్దని చెప్పి.. పరిశీలన కోసం ఖాతాల్లో ఉన్న డబ్బును వేర్వేరు ఖాతాల్లోకి బదిలీ చేయాలని బెదిరించారు. లేదంటే ఈ కేసులో శిక్ష పడుతుందని బెదిరించడంతో ఆందోళన చెందిన వృద్ధుడు.. వారు చెప్పినట్లుగా వివిధ ఖాతాలకు జులై 23 నుంచి ఆగస్టు 29 మధ్య 17 లావాదేవీలలో రూ.3.72 కోట్లను బదిలీ చేశాడు. వారు ఎంతకీ డబ్బు తిరిగి పంపకపోవడంతో మోసపోయానని గ్రహించిన వృద్ధుడు పోలీసులను ఆశ్రయించాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కొల్లం పోలీసులు తెలిపారు. డబ్బు బదిలీ చేసిన బ్యాంకు ఖాతాలను గుర్తించామని.. వాటిని బ్లాక్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## భారీగా ధరలు తగ్గించిన యూనిలీవర్!




**న్యూఢిల్లీ:** హెచ్‌యుఎల్ (హిందూస్థాన్ యూనిలీవర్) తన ప్రముఖ ఉత్పత్తులైన డవ్ షాంపూ, హార్లిక్స్, కిసాన్ జామ్, లైఫ్ బాయ్ సబ్బుల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇటీవలి తగ్గింపుల నేపథ్యం లో ఈ ధర తగ్గింపులు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్నాయి.

ఇటీవలె జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పలు మార్పులు చేసిన విషయం తెలిసిందే. అనేక రకాల వస్తువులపై జీఎస్టీని తగ్గించేశారు. దీంతో సామాన్య ప్రజలకు ఎంతో కొంత మేలు జరిగింది. ఈ క్రమంలోనే కొన్ని కంపెనీలు తమ వస్తువులపై జీఎస్టీని తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. వాటిలో ఇప్పుడు ఎన్నో రకాల వస్తువులను ఉత్పత్తి చేస్తున్న యూనిలివర్ కంపెనీ ప్రకటన గురించి తెలుసుకుందాం..

డవ్ షాంపూ, హార్లిక్స్, కిసాన్ జామ్, లైఫ్‌బాయ్ సబ్బులతో సహా అనేక కీలక ఉత్పత్తుల ధరలను తగ్గిస్తున్నట్లు హెచ్‌ఇండస్టన్ యూనిలీవర్ (హెచ్‌యుఎల్) ప్రకటించింది. ఈ తగ్గింపు సెప్టెంబర్ 22 నుండి అమలులోకి వస్తుంది. 340 మి.లీ. డవ్ షాంపూ బాటిల్ ధర ఇప్పుడు రూ.435కి తగ్గింది. హార్లిక్స్ (200 గ్రాములు) రూ.130కి బదులుగా రూ.110కి లభిస్తుంది. 200 గ్రాముల కిసాన్ జామ్ జార్ రూ.90 నుండి రూ.80కి తగ్గుతుంది.

నాలుగు 75 గ్రాముల లైఫ్‌బాయ్ సబ్బుల ప్రసిద్ధ ప్యాక్ కూడా చౌకగా ఉంటుంది, ధర రూ.68 నుండి రూ.60కి తగ్గుతుంది. తగ్గించిన ధరలు లేదా కొంచెం పెద్ద ప్యాక్‌లతో కొత్త స్టాక్ క్రమంగా దుకాణాలకు చేరుకుంటుందని తెలిపింది. అయితే చిన్న సాచెట్లలో ఉత్పత్తులను కొనుగోలు చేసే వినియోగదారులకు కొన్ని ఆందోళనలు ఉన్నాయి, ఎందుకంటే ఈ చిన్న ప్యాక్‌లపై ధర స్టిక్కర్‌లను అప్డేట్ చేయడం కష్టం. వాటిపై కంపెనీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## బంగారం, వెండి ధరల జోరు..



**న్యూఢిల్లీ:** గత కొంతకాలంగా బంగారం, వెండి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ద్రవ్యోల్బణం భయాలు, పెరుగుతున్న అప్పులు, అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగించడం వంటి కారణాల వల్ల బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరాయి. ఇదే సమయంలో వెండి ధరలు కూడా పైపైకి పోతున్నాయి. ఈ పరిస్థితులను ఇన్వెస్టర్స్, యువత బాగా సద్వినియోగం చేసుకుంటుంది. చాలా మంది బంగారం, వెండి ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. భౌతిక బంగారానికి బదులుగా ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని యువత నమ్ముతున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు, బంగారం, వెండి ఈటీఎఫ్‌లు రెండూ మంచి రాబడిని అందించాయి. వెండిలు ఏకంగా 42శాతం వృద్ధిని నమోదు చేయగా, బంగారు 40శాతం వృద్ధిని సాధించాయి.

### బంగారం-వెండి ఈటీఎఫ్‌ల ప్రత్యేకతలు

బంగారం, వెండి ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడం చాలా సులభం. దీనికి కేవలం డీమ్యాట్ ఖాతా ఉంటే సరిపోతుంది. అంతేకాకుండా మీరు వీటి యూనిట్లను స్టాక్ మార్కెట్లో సులభంగా కొనుగోలు చేయవచ్చు లేదా అమ్మవచ్చు. వెండి ఈటీఎఫ్‌లు బంగారు ఈటీఎఫ్‌ల కంటే కొంత తక్కువ లిక్విడిటీని కలిగి ఉన్నప్పటికీ.. దీర్ఘకాలిక పెట్టుబడికి ఇది పెద్ద సమస్య కాదు.

### దేనిలో పెట్టుబడి పెట్టాలి?

సిల్వర్ ఈటీఎఫ్‌లు 2022లో మార్కెట్లోకి వచ్చాయి. అయితే గోల్డ్ ఈటీఎఫ్‌లు చాలా కాలంగా అందుబాటులో ఉన్నాయి. ఈ రెండింటిలోని అంతర్లీన ఆస్తులు బులియన్ కాబట్టి, మీరు మీ ప్రాధాన్యతలను బట్టి దేనిలోనైనా పెట్టుబడి పెట్టవచ్చు. వీటి రాబడి అంతర్జాతీయ మార్కెట్లో బంగారం, వెండి ధరల పనితీరుపై ఆధారపడి ఉంటుంది.

మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ నివేదిక ప్రకారం.. వచ్చే ఏడాది నాటికి వెండి ధర కిలోకు రూ.1.5 లక్షలకు చేరుకునే అవకాశం ఉంది. అదేవిధంగా బంగారం కూడా మంచి వృద్ధిని సాధిస్తుందని అంచనాలు ఉన్నాయి. మీరు మీ పెట్టుబడి లక్ష్యాలకు అనుగుణంగా ఈ రెండింటిలో దేనినైనా ఎంచుకోవచ్చు. బంగారం, వెండిపై పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి ఈటీఎఫ్‌లు ఒక మంచి అవకాశాన్ని అందిస్తున్నాయి.

## మరో గుడ్‌న్యూస్ ప్రకటించిన కేంద్రం..

### మరింత చేరువగా చౌకైన జనరిక్ మందుల దుకాణాలు..!




**న్యూఢిల్లీ:** మెట్రో నగరాలు, జనసాంద్రత ఎక్కువగా ఉన్న నగరాల్లో కొత్త సరసమైన ధరలకు జన ఔషధి కేంద్రాలను ప్రారంభించడానికి కనీస దూర నియమాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఇండియన్ మెడిసిన్స్ అండ్ మెడికల్ ఎక్విప్‌మెంట్ బ్యూరో ఈ నిర్ణయం సెప్టెంబర్ 10 నుండి అమల్లోకి వచ్చింది. ప్రజలకు సరసమైన ధరలకు జనరిక్ మందులను అందించడం దీని లక్ష్యం. మార్చి 31, 2027 నాటికి దేశంలో 25,000 దుకాణాలను ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం 17,000 జన ఔషధి కేంద్రాలు నడుస్తున్నాయి. ఇక్కడ 2,047 మందులు, 300 శస్త్రచికిత్సా పరికరాలు అందుబాటులో ఉన్నాయి.

దూర నియమాన్ని సడలించడం ద్వారా, కొత్త కేంద్రాలు త్వరగా తెరుకోనున్నాయి. ముఖ్యంగా రద్దీగా ఉండే పట్టణ ప్రాంతాల్లో మందులు సమానంగా లభిస్తాయి. చాలా మంది తమ నగరాల్లో కేంద్రాలను తెరవాలని కోరుకున్నారని, కానీ కనీస దూర నియమం కారణంగా అలా చేయలేకపోయారని అధికారి ఒకరు తెలిపారు. ఇప్పుడు, నిబంధనలో మార్పుతో, ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, అహ్మదాబాద్ వంటి ఏడు మహా నగరాల్లో సమీపంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ కేంద్రాలను తెరిచేందుకు వీలవుతుంది.

అదేవిధంగా, 10 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న 46 ఇతర నగరాల్లో ఒక కిలోమీటరు నిబంధన తొలగించినట్లు కేంద్రం తెలిపింది. కానీ గత రెండు సంవత్సరాలలో ఒక కేంద్రం తెరిచిన ప్రదేశానికి సమీపంలో కొత్త కేంద్రం ప్రారంభిస్తే, రెండు సంవత్సరాలు పూర్తయ్యే వరకు దూర నియమం వర్తిస్తుంది. అన్ని ఇతర నగరాలు, పట్టణాలలో, ప్రస్తుతానికి ఒక కిలోమీటరు కనీస దూర నియమం కొనసాగుతోంది.

అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో అనేక కేంద్రాలను ప్రారంభించే సౌకర్యం చౌకైన మందుల లభ్యతను పెంచుతుంది. బ్రాండెడ్ మందుల కంటే జనరిక్ మందులు 50-90% చౌకగా ఉంటాయి. ఇది ప్రజలకు నేరుగా ఆదా చేస్తుంది. ఈ విస్తరణ కొత్త వ్యవస్థాపకులకు పనిని అందిస్తుంది. ఉపాధి అవకాశాలను కూడా పెంచుతుంది. ప్రధాన్ మంత్రి భారతీయ జన ఔషధి పరియోజన అనేది ప్రధాని మోదీ ప్రభుత్వ ముఖ్య పథకం. ఇది తక్కువ ధరలకు మంచి నాణ్యత గల మందులను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

# ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్..

## ఎయిర్ పిస్తోల్ ఈవెంట్‌లో గోల్డ్ కొట్టిన ఇషా సింగ్



నింగ్‌బో: భారత షూటర్ ఇషా సింగ్ అద్భుత ప్రదర్శన ఇచ్చింది. చైనాలోని నింగ్‌బోలో జరుగుతున్న ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్‌కప్‌లో స్వర్ణ పతకాన్ని సాధించింది. 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ ఈవెంట్‌లో .. షూటర్ ఇషా సింగ్ గోల్డ్ మెడల్ సొంతం చేసుకున్నది. నింగ్బో ఒలింపిక్ స్పోర్ట్స్ సెంటర్‌లో జరిగిన ఈవెంట్‌లో.. హెూం ఫేవరేట్ యావో క్వియాన్‌జున్‌ను మట్టికరిపించిందామె. ఫైనల్ ఉత్కంఠభరితంగా జరిగింది. దక్షిణి కొరియాకు చెందిన క్రీడాకారిణి ఓహ్ యెజిన్ బ్రాంచ్ మెడల్ గెలుచుకున్నది. ఇషా సింగ్ 242.6 పాయింట్లు సాధించి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకున్నది. గోల్డ్ మెడల్ సాధించడం సంతోషంగా ఉన్నట్లు ఇషా సింగ్ పేర్కొన్నది.

### 3 వారాల్లోగా టీమిండియా జెర్సీ స్పాన్సర్లను

## ఫైనలైజ్ చేస్తాం : రాజీవ్ శుక్లా



**న్యూఢిల్లీ:** టీమిండియా క్రికెటర్లు స్పాన్సర్ల జెర్సీ లేని షర్ట్‌లతోనే ఆసియాకప్‌లో ఆడుతున్న విషయం తెలిసిందే. అయితే టీమిండియా క్రికెట్ జట్టుకు కొత్త జెర్సీ స్పాన్సర్‌ను మరో రెండు లేదా మూడు వారాల్లోగా ఫైనలైజ్ చేయనున్నట్లు బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా తెలిపారు. జెర్సీ స్పాన్సర్లకు చెందిన బిడ్స్ షెడ్యూల్ సెప్టెంబర్ 16వ తేదీన ముగియనున్నది.ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తెచ్చింది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుతో కొత్త నిబంధనలు అమలులోకి వచ్చాయి. దీని వల్ల ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీ డ్రీమ్ 11 టీమిండియా స్పాన్సర్‌షిప్ నుంచి తప్పుకున్నది. దీంతో ప్రతి ఏడాది 358 కోట్ల స్పాన్సర్‌షిప్‌ను బీసీసీఐ కోల్పోయినట్లు అయ్యింది.



### హాంగ్‌కాంగ్ ఓపెన్ ఫైనల్లోకి

## సాత్విక్-చిరాగ్ జోడి

**న్యూఢిల్లీ:** హాంగ్ కాంగ్ ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నీ ఫైనల్లోకి ఇండియన్ మెన్స్ జోడి ప్రవేశించింది. పురుషుల డబుల్స్ కేటగిరీలో సాత్విక్‌సాయిరాజ్ రాంకి రెడ్డి, చిరాగ్ శెట్టి వరుస గేమ్‌ల్లో గెలిచి ఫైనల్లోకి అడుగుపెట్టారు. వరల్డ్ నెంబర్ 9 జోడి .. సెమీస్‌లో చైనీస్ తైపికి చెందిన బింగ్ వెయి లిన్, చెన్ చెంగ్ కౌన్‌పై 21-17, 21-15 స్కోరుతో విజయం సాధించారు. ఆరు సార్లు సెమీఫైనల్లో ఓడిన ఈ జంట ఎట్టకేలకే తొలిసారి ఓ టోర్నీ ఫైనల్లోకి ప్రవేశించారు. ఈ టోర్నీలో భారత డబుల్స్ జోడి 8వ సీడెడ్‌గా బరిలోకి దిగింది. గతంలో సాత్విక్ జోడి వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో బ్రాంజ్ మెడల్ గెలుచుకున్నది. సైనా నెహ్వాల్, పీవీ సింధు తర్వాత పలు ఈవెంట్లలో మెడల్స్ సాధించిన ప్లేయర్స్‌గా నిలిచారు.

# సచిన్ విముఖత..
# బీసీసీఐ అధ్యక్షుడి రేసులో భజ్జీ..!

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి ఎన్నికలపై ఉత్కంఠ కొనసాగుతోంది. అధ్యక్షుడి పదవి సహా కార్యదర్శి, కోశాధికారి పోస్టులకు ఎలక్షన్స్ జరుగనున్న నేపథ్యంలో పలువురు పేర్లు తెరపైకి వస్తున్నాయి. ప్రెసిడెంట్ పదవి కోసం టీమిండియా దిగ్గజం సచిన్ టెండూల్కర్ పోటీ చేస్తారనే కథనాలు వినిపించాయి. కానీ, మాస్టర్ బ్లాస్టర్ విముఖత చూపినట్టు సమాచారం. తాజాగా బీసీసీఐ అధ్యక్షుడి రేసులో ఉన్నాడంటూ మరో వెటరన్ పేరు ఇప్పుడు నెట్టింట వైరలవుతోంది. అతడు ఎవరో కాదు.. మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్.

అంతర్జాతీయ క్రికెట్‌లో సుదీర్ఘ అనుభవం కలిగిన హర్భజన్ సింగ్ ప్రస్తుతం కామెంటేటర్‌గా కొనసాగుతున్నారు. పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్‌లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న భజ్జీ బీసీసీఐ అధ్యక్ష పదవిపై ఆసక్తితో ఉన్నాడని టాక్. టీమిండియా లెజెండరీ స్పిన్నర్ అయిన అతడిని ఈసారి బరిలోకి దింపాలని పంజాబ్ క్రికెట్ సంఘం భావిస్తోంది. సెప్టెంబర్ 28న జరుగబోయే ఎన్నికలకు భజ్జీని నామినేట్ చేయాలని పీసీఏ పావులు కదుపుతోంది.

ప్రతి రాష్ట్రం ఒక మాజీ ఆటగాడిని నామినేట్ చేసేందుకు వీలుంటుంది. సెప్టెంబర్ 20-21 తేదీల్లో నామినేషన్లను స్వీకరిస్తామని బీసీసీఐ ఎన్నికల అధికారి ఏకే జోటి తెలిపాడు. సో.. వచ్చే వారంలో ఆసక్తిగల అభ్యర్థుల జాబితా రానుంది.



దాంతో.. అప్పుడుగానీ ప్రెసిడెంట్ పోటీలో ఉండేది ఎవరు? అనే విషయంపై స్పష్టత వస్తుంది. అయితే.. తాను బీసీసీఐ అధ్యక్ష పదవి రేసులో ఉన్నాననే విషయాన్ని హర్భజన్ ఇంకా ధ్రువీకరించలేదు.

### సెప్టెంబర్ 22 నుంచి వడబోత

బీసీసీఐ కొత్త అధ్యక్షుడి పదవికి నామినేషన్‌కు సెప్టెంబర్ 12 తుది గడువు. ఓటు హక్కు కలిగిన రాష్ట్ర క్రికెట్ సంఘాలు తమ అభ్యర్థి పేరును తెలియజేయాల్సి ఉంటుంది. ఎన్నికల ప్రక్రియ విషయానికొస్తే.. సెప్టెంబర్ 22 నుంచి దరఖాస్తుల పరిశీలన, వడబోత మొదలవుతుంది. సెప్టెంబర్ 23 వరకూ అభ్యర్థులు నామినేషన్‌ను వెనక్కి తీసుకోవచ్చు. ఆ తర్వాత పోటీలో ఉన్నవారి తుది జాబితాను ప్రకటిస్తారు. సెప్టెంబర్ 28న ఎన్నికలు జరుగుతాయి.



## మిరాయ్ తొలిరోజు
# 27 కోట్లు వసూలు
### చిత్ర విజయంతో...హీరో తేజ సజ్జా ఆనందం

**టాకీస్:** యంగ్ హీరో తేజ సజ్జా , మంచు మనోజ్ కీలక పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'మిరాయ్'. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విజయం సాధించింది. తాజాగా నిర్మాణసంస్థ అధికారికంగా దీని వసూళ్లను వెల్లడించింది.తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ.27.20 కోట్లు- వసూలుచేసినట్లు- తెలిపింది. దీనిపై హీరో తేజ సజ్జా స్పందిస్తూ.. 'మీ ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇదే చరిత్ర, ఇదే భవిష్యత్తు, ఇదే మిరాయ్' అని ఆనందం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగానే కాకుండా ఓవర్సీస్‌లోనూ 'మిరాయ్'కు మంచి స్పందన లభిస్తోంది. మొదటిరోజు విదేశాల్లో రూ.7లక్షల డాలర్లు వసూలుచేసినట్లు- నిర్మాణ సంస్థ పేర్కొంది. దీని వీఎఫ్ఎక్స్ వర్క్‌పై నెట్టింట ప్రశంసలు వస్తున్నాయి. ప్రముఖులు కూడా దీనిపై పోస్ట్ పెడుతున్నారు. దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ ఆనందం వ్యక్తంచేశారు. ఎంతో అద్భుతంగా దీన్ని తీర్చిదిద్దారని.. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయని సోషల్ మీడియా వేదికగా వీఎఫ్ఎక్స్ టీమ్‌ను ప్రశంసించారు.

'హను-మాన్'తో భారీ విజయాన్ని అందుకున్న తేజ ఆ చిత్రం తర్వాత ఎన్ని ఆఫర్లు వచ్చినప్పటికీ 'మిరాయ్' కోసం వాటన్నిటినీ వదులుకున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన ఈ ఫాంటసీ అడ్వెంచర్‌లో ఈ హీరో సూపర్ యోధాగా కనిపించి మెప్పిస్తున్నారు. మహావీర్ లామా పాత్రలో మంచు మనోజ్ కూడా ఆకట్టుకుంటున్నారు. ఒక మామూలు కుర్రాడు తన ధర్మాన్ని తెలుసుకొని, ఒక పెద్ద ఆపదని ఆపడానికి ఎంత దూరం వెళ్తాడు? తన తల్లి ఆశయం కోసం ఏం చేశాడు? ఇతిహాసాల్లో ఉన్న సమాధానం కోసం అతడు చేసే ప్రయాణం ఏంటి అనే కథాంశంతో మిరాయ్ రూపొందింది.

## హోమ్‌బౌండ్ హీరో
# మంచి నటుడు
### హీరోయిన్ జాన్వీ కపూర్ కితాబు



టాకీస్: జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్‌బౌండ్' విడుదలకు ముందే ఎన్నో ఘనతలు సొంతం చేసుకుందీ చిత్రం. తాజాగా దీని గురించి జాన్వీకపూర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇషాన్ ఖట్టర్‌పై ప్రశంసలు కురిపించారు. ఇది గొప్ప కథ. అందుకే ఈ చిత్రం నా కెరీర్‌కు ఉపయోగ పడుతుందా.. లేదా అని ఆలోచించకుండానే అంగీకరించాను. 'హోమ్‌బౌండ్' చిత్రీకరిస్తున్నప్పుడు ప్రతి సన్నివేశంపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. దీన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించినప్పుడు వచ్చిన ఆదరణ చూశాక ఆశ్చర్యపోయాం. ఇది



ప్రేక్షకులపై ఎంత ప్రభావం చూపిందో మాకు అర్థమైంది. అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ సినిమా చేసినందుకు ప్రేక్షకులు నన్ను ట్రోల్ చేస్తారేమో అనే భావన నాకెప్పుడూ రాలేదని జాన్వీకపూర్ అన్నారు. ఇక కేన్స్‌లో ఈ చిత్రానికి లభించిన స్పందన గురించి జాన్వీ మాట్లాడుతూ చిత్రబృందంలోని ప్రతిఒక్కరూ అంతర్జాతీయ గుర్తింపునకు అర్హులని అన్నారు. ఇందులో ప్రధానపాత్రలో నటించిన ఇషాన్ దేశంలోని ప్రతిభావంతులైన నటులలో ఒకడు. కానీ, అతడికి భారతీయ సినిమాలో ఇప్పటి వరకూ సరైన గుర్తింపు రాలేదు. కేన్స్ వేదికపై ఇషాన్‌ను చూడడం, ప్రపంచం అతడి నటనను ప్రశంసించడం చూసి నేనెంతో ఆనందించా. కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అర్థమైందని చెప్పారు. ఇద్దరు స్నేహితుల మధ్య అనుబంధం నేపథ్యంలో రూపొందిన చిత్రం 'హోమ్‌బౌండ్'. ప్రముఖ దర్శకుడు నీరజ్ ఘైవాన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో జాన్వీ కపూర్, ఇషాన్ ఖట్టర్, విశాల్ జెత్వా కీలక పాత్రలు పోషించారు. కేన్స్‌లో ప్రదర్శితమై విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ సినిమా ఇటీ-వల 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్'(ఐఎఫ్ఎఫ్ఎం)లో ఉత్తమ చిత్రంతో పాటు ఉత్తమ దర్శకుడిగా నీరజ్ ఘైవాన్ పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు.

## రికార్డులు క్రియేట్ చేస్తున్న
# కొత్త లోక..
### బాహుబలి 2 రికార్డ్ కూడా బ్రేక్

**టాకీస్:** ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో భారీ బడ్జెట్, స్టార్ హీరోలు లేకుండా కూడా సినిమా హిట్ అవుతుందని మళ్లీ మరోసారి నిరూపితమైంది. ఇటీవల విడుదలైన 'లోక చాప్టర్ 1: చంద్ర' చిత్రం చిన్న సినిమాగా వచ్చి బాక్సాఫీస్ దగ్గర భారీ కలెక్షన్లతో దూసుకెళ్తోంది. కేవలం రూ.30 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ ఫాంటసీ డ్రామా సినిమా రెండు వారాలకే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్లు కలెక్ట్ చేసి సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ సినిమా మలయాళంలోనూ అరుదైన ఘనత సాధించింది. రాజమౌళి-ప్రభాస్ కాంబినేషన్‌లో వచ్చిన బాహుబలి 2 కేరళలో రూ.73 కోట్లు వసూలు చేసి రికార్డు సృష్టించగా, ఇప్పుడు 'లోక చాప్టర్ 1: చంద్ర' అదే మార్క్‌ను క్రాస్ చేసి రూ.74.7 కోట్లు రాబట్టి, కేరళలో బాహుబలి రికార్డును అధిగమించిన తొలి సినిమా అయ్యింది. ప్రస్తుతం ఇది కేరళలో హయ్యెస్ట్ గ్రాసర్‌ల జాబితాలో నాలుగో స్థానంలో ఉంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన మలయాళ బ్యూటీ కళ్యాణి ప్రియదర్శన్‌కి ఇది ఒక బిగ్ బ్రేక్ అని చెప్పొచ్చు. తెలుగులో హలో, చిత్రలహరి, రణరంగం వంటి సినిమాలు చేసినా పెద్దగా గుర్తింపు రాలేదు.



కానీ ఈ సినిమాలో ఆమె నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. అద్భుత శక్తులు ఉన్న యువతిగా ఆమె పోషించిన 'చంద్ర' పాత్రకు ప్రేక్షకులు కనెక్ట్ అయ్యారు. డైరెక్టర్ డామినిక్ అరుణ్.. ఫాంటసీ, సూపర్ హీరో, ఫ్యామిలీ ఎమోషన్స్‌లను కలిపి అద్భుతంగా స్క్రీన్‌పై ఆవిష్కరించాడు. తండ్రి కనిపించకపోవడంతో తన శక్తులను కనుగొనే ఓ యువతిని చుట్టూ కథ తిరుగుతుంది. శాంతి బాలచంద్రన్ రచన సినిమాకి ప్రధాన బలంగా నిలిచింది. దుల్కర్ సల్మాన్ నిర్మాణంలో వేఫేరర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఈ సినిమా నిర్మితమైంది. కళ్యాణి ప్రియదర్శన్‌తో పాటు నాస్లెన్, శాండీ, అరుణ్ కురియన్, చందు సలీంకుమార్ వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించారు. విజువల్ ఎఫెక్ట్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా సినిమా విజయంలో కీలక పాత్ర పోషించాయి. ఈ రోజుల్లో చిన్న సినిమా, పెద్ద సినిమా అనే తేడా లేదని, కంటెంట్ బలంగా ఉంటే ప్రేక్షకులు ఎప్పటికీ ఆదరిస్తారనేది ఈ సినిమా మరోసారి రుజువు చేసింది. స్టార్స్ లేకపోయినా, పవర్ ఫుల్ కథ, మంచి నాటకీయత ఉంటే చాలు హిట్ టాక్ వస్తుందనేది ఈ మూవీతో మరోసారి స్పష్టమైంది.

# అనుష్క బాటలో ఐశ్వర్య..
### సోషల్ మీడియాకు దూరమవుతున్న సెలబ్రిటీలు



**టాకీస్:** సినీ తారలు ఒక్కొకరిగా సోషల్ మీడియాకు దూరమవుతున్నారు. టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి తాను సోషల్ మీడియా నుంచి బ్రేక్ తీసుకోబోతున్నట్లు శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అనుష్క ప్రకటించిన కొద్ది గంటల్లోనే తాజాగా మరో నటి సోషల్ మీడియా నుంచి దూరం అవుతున్నట్లు తెలిపింది. తమిళ నటి ఐశ్వర్య లక్ష్మి తాజాగా సోషల్ మీడియాకు పూర్తిగా దూరమవుతున్నట్లు ప్రకటించింది. ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే సోషల్ మీడియా తప్పనిసరి తాను మొదట్లో అనుకున్నానని.. కానీ కాలంతో పాటు మనము కూడా అప్‌డేట్ అవ్వాలన్న ఆలోచన తనను ఎంతగానో ప్రభావితం చేసిందని ఐశ్వర్య తెలిపింది. అంతేగాకుండా ప్రస్తుతం ఉన్న పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని.. తాను సోషల్ మీడియాకు బానిసగా మారిపోయానని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నటి తెలిపింది. ఈ సందర్భంగా ఇన్‌స్టా వేదికగా ఒక పోస్ట్ పెట్టింది.

నేను నా పని, పరిశోధనలపై దృష్టి పెట్టకుండా, సోషల్ మీడియా నా ఆలోచనలను దారి మళ్లించింది. సోషల్ మీడియా వలన నాలోని క్రియేటివిటీ పోయింది. నాలో నెగిటివిటీని పెంచడమే కాకుండా ఒక సర్కిల్‌లో లాక్ అయ్యేలా చేసింది. నాకు నేను ఏదో ఒక సూపర్ నెట్‌గా మారిపోవడం నాకు ఇష్టం లేదు. ఒక మహిళగా, నేను చాలా కష్టపడి నన్ను నేను మెరుగుపరుచుకున్నాను, కానీ సోషల్ మీడియాకి లొంగిపోవడానికి నేను ఇష్టపడలేదు.

ప్రపంచం నన్ను మర్చిపోతుందనే రిస్క్‌కు నేను సిద్ధంగా ఉన్నాను. నాలోని కళాకారిణిని, నాలో ఉన్న చిన్న పాపని కాపాడుకోవడానికి నేను ఈ నిర్ణయం తీసుకున్నాను. నేను ఇంటర్నెట్ నుండి పూర్తిగా అదృశ్యమవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. భవిష్యత్తులో మరింత అర్థవంతమైన బంధాలను, మంచి సినిమాలు చేయాలని ఆశిస్తున్నాను. నేను నిజంగా మంచి సినిమా చేస్తే, మీరు పాత తరహాలోనే ప్రేమను పంచుతారని ఆశిస్తున్నానంటూ ఐశ్వర్య రాసుకొచ్చింది.

# రెండోపెళ్లికి సిద్ధంగా ఉన్న నటి ఎస్తేర్

టాకీస్: ఇప్పటి వరకు ఒకే పెళ్లితో జీవితం గడిపేయాల్సిన సమాజపు ఆలోచన మారిపోయింది. విడాకులు తీసుకున్న, జీవిత భాగస్వామి లేకపోయినా, కొత్త జీవితం కోసం మరోసారి పెళ్లి చేసుకోవడమే ఇప్పుడు సాధారణంగా మారింది. సామాన్యులే కాదు, సినీ ప్రపంచంలోనూ ఈ ట్రెండ్ స్పష్టంగా కనిపిస్తోంది. సింగర్ సునీత నుంచి అక్కినేని నాగచైతన్య వరకు చాలామంది రెండో పెళ్లి చేసుకున్న ఉదాహరణలు ఉన్నాయి. అలాంటిది తాజాగా ఈ జాబితాలో చేరబోతున్నారంటూ వార్తల్లో నిలుస్తున్నారు హీరోయిన్ ఎస్తేర్ నొరోన్హా. కర్ణాటకలోని ఉడిపి కి చెందిన ఎస్తేర్, ముంబైలో చదువుకున్నారు. బాలనటిగా కొంకణి సినిమాల్లో నటించి, ఆ తర్వాత 2012లో బారొమాస్ అనే హిందీ సినిమా ద్వారా హీరోయిన్‌గా అడుగుపెట్టారు. తెలుగులో పూరి జగన్నాథ్ సోదరుడు సాయిరామ్ శంకర్ హీరోగా నటించిన వేయి అబద్ధాలు సినిమాతో ఎంట్రీ- ఇచ్చి, భీమవరం బుల్లోడు, గరం, జయ జానకి నాయక, ఐరావతం, 69 సంస్కార్ కాలనీ, చెంగురే బంగారు రాజా, డెవిల్, -టెనెంట్, థలా వంటి సినిమాల్లో నటిస్తూ తనకంటూ గుర్తింపు సంపాదించుకుంది. సినిమాల విషయం పక్కన పెడితే.. వ్యక్తిగత జీవిత విషయంలో మాత్రం తరచూ వార్తల్లో నిలిచింది. కారణం సింగర్ నోయెల్.. అతని ప్రేమించి పెళ్లి చేసుకున్న ఆమె, ఏడాదిలోనే మనస్పర్థలతో విడాకులు తీసుకున్నారు. అయితే ఈ మధ్యకాలంలో ఎస్తేర్ రెండో పెళ్లి చేసుకోబోతు న్నారంటూ గాసిప్స్ వినిపించాయి. తాజాగా వాటిని నిజం చేస్తూనే ఓ బిగ్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేలా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. జీవితంలో మరో అందమైన సంవత్సరం.. అవకాశాలు, అద్భుతాలను ఇచ్చినందుకు దేవుడికి కృతజ్ఞతలు. పుట్టినరోజు సందర్భంగా మీ ప్రేమ, ఆశీర్వాదాలకు ధన్యవాదాలు. త్వరలోనే మీతో ఓ స్పెషల్ అనౌన్స్‌మెంట్ పంచుకుంటాను. వేచి ఉండండి' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌తో ఎస్తేర్ నిజంగానే రెండో పెళ్లి చేసుకోబోతుందా అనే వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.